Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375

సంపుటి : 01 సంచిక : 219 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, శనివారం 06-09-2025 పేజీలు : 12 వెల : 2/-



2లో

## ఈనెల 7న సంపూర్ణ చంద్రగ్రహణం



2లో

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

# టీచర్లు బాగా పని చేస్తే
# మళ్లీ నేనే సిఎం



హైదరాబాద్ : టీచర్లు బాగా ప నిచేస్తే తాను కూడా కేజ్రీవాల్‌లాగా రెండు మూ డు సార్లు సిఎం అవుతానని ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో గతం లో కేజ్రీవాల్ రెండోసారి సిఎం కావడానికి ప్రధా న కారణం విద్యావ్యవస్థలో తీసుకొచ్చిన సమూల మార్పులే అని పేర్కొన్నారు. కేజ్రీవాల్ విద్యావ్యవస్థలో తీసుకొచ్చిన మా ర్పులను ఉపాధ్యాయులు విద్యార్థులకు అందించార ని, మన రాష్ట్రంలో కూ డా టీచర్లు బాగా పనిచేస్తే రెం డోసారి, మూడోసారి ముఖ్యమంత్రి కావాలని తనకు కూడా కొం చెం స్వార్థం ఉందని అన్నారు. టీచర్లే కష్టపడండి నేను సిఎం అవుతా అనట్లేదు మీతో పాటే నే నూ కష్టపడతా అంటూ ఉపాధ్యాయులను ఉద్దేశించి సిఎం వ్యాఖ్యానించారు.

2



## గంగ వైపు గణపయ్య

- హైదరాబాద్‌లో 30వేల మంది సిబ్బందితో బందోబస్తు
- లక్షలాదిగా తరలిరానున్నభక్తులు
- మధ్యాహ్నం 1.30గంటల వరకు

ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనానికి ఏర్పాట్లు

- నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు

మునుపెన్నడూలేని విధంగా గ్రేటర్ హైదరాబాద్‌లో గణనాథుల నిమజ్జనానికి జీహెచ్‌ఎంసీ భారీ ఏర్పాట్లు చేసింది. పర్యావరణ హితంగా ఈ నిమజ్జన కార్యక్రమం జరిగేలా జీహెచ్‌ఎంసీ, పోలీస్, జలమండలి, హె చ్‌ఎండిఏ, విద్యుత్, పర్యావరణ శాఖలతో పాటు వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో సర్వం సిద్ధం చేశారు. వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం 9 ప్రధాన చెరువులు, 74 కృత్రిమ నిమజ్జన కొలనుల వద్ద 134 స్టాటిక్ క్రేన్లు, 269 మొబైల్ క్రేన్లను జీహెచ్‌ఎంసి అందుబాటులోకి తెచ్చింది. హుస్సేన్ సాగర్ పరిసరాల్లోనే 40 క్రేన్ల ను ఏర్పాటు చేసింది. ఇందులో 11 భారీ క్రేన్లు ఉ న్నాయి. పెద్ద విగ్రహాల నిమజ్జనం వేగంగా, సురక్షితంగా జరిగేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. వినాయక నిమజ్జనంలో భాగంగా భక్తు లు విగ్రహాలను ఊరేగించేందుకు 303.3 కిలోమీటర్ల మార్గాన్ని గుర్తించింది. ఈ మార్గాల్లో 13 కంట్రోల్ రూమ్ లు, 160 గణేశ్ యాక్షన్ టీమ్‌లు నిమజ్జనాన్ని పర్యవేక్షిస్తాయి. దాదాపు 40 గంటల పాటు

మిగతా 2లో

## కెసిఆరే సుప్రీం



2



2లో

## అమిత్ షా హైదరాబాద్ పర్యటన రద్దు

## ఇందిరమ్మ రాజ్యమంటే వేధింపులు, బెదిరింపులా..?:



2

## బిసి రిజర్వేషన్ల తరువాతే స్థానిక సమరం



హైదరాబాద్: 'సిఎం రేవంత్‌రెడ్డే మ ళ్లీ ముఖ్యమంత్రి అవుతారు..' అని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. అయితే ఎమ్మెల్యేలు కోరుకుంటేనే అని ఆయన చిన్న ట్విస్ట్ ఇచ్చారు. శు క్రవారం ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ పలు విషయాలు చెప్పారు. మా జోడి బాగుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే వచ్చే సార్వత్రిక ఎన్నికలకు వెళతామని ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లోనూ ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ఆ యన ధీమాగా చెప్పారు. తనకు మంత్రి పదవి ఇస్తామంటే వద్దన్నాన ని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే డి. నాగేందర్

## సత్య నాదెళ్ల, సుందర్ పిచాయ్ కు ట్రంప్ విందు



2

## భారత్, రష్యాలను కోల్పోయాం



న్యూఢిల్లీ : చైనా, భారత్, రష్యా మధ్య చిగురించిన మైత్రి పట్ల అమెరికా అధ్యక్షుడు డోనా ల్డ్ ట్రంప్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. సోష ల్ మీడియా వేదికగా ట్రూత్‌లో ట్రంప్ ఈ దే శాల మైత్రిపై వ్యాఖ్యానిస్తూ, చీకటి చైనాకు భారతదేశం, రష్యాలను కోల్పోయినట్లు కన్పిస్తోందని వ్యంగ్యంగా పేర్కొన్నారు. మూడు దేశాలకు సంపన్న భవిష్యత్ సమకూరాలని కోరుకుంటునేనట్లు ట్రంప్ పేర్కొన్నారు. చైనా లోని టియాంజిన్‌లో జరిగిన షాంఘై సహకార శిఖరాగ్ర సమావేశంలో ఈ మధ్య చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, భారత ప్రధాని మోదీ, రష్యా ప్రెసిడెంట్ వ్లాదిమిర్ పుతిన్ లకు ఆతి థ్యం ఇచ్చారు. ఈ మూడు దేశాధినేతల కలయికపై ట్రంప్ స్పందిస్తూ, వారు అందరికీ, సుదీర్ఘమైన, సంపన్నమైన భవిష్యత్ ఉండాలని కోరుకుంటున్నానని

# టీచర్లు బాగా పని చేస్తే మళ్లీ నేనే సిఎం

.తాను ఫామ్‌హౌస్‌లో ప డుకుంటా మళ్లీ సిఎంను చేయండి అనట్లేదని ప రోక్షంగా మాజీ సిఎం కెసిఆర్‌పై విమర్శలు చేశా రు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం శిల్పకళా వేదికలో నిర్వహించిన టీచర్స్ డే కార్యక్రమం కార్యక్రమం ఘనంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఉత్త మ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రు లు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, మండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి, ఎంఎల్‌ఎలు,ఎంఎల్‌సిలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి మా ట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో టీచర్లదే కీలక పాత్ర అని సిఎం అన్నారు. ప్రతి గ్రామానికి జై తెలంగాణ నినాదాన్ని ఉపాధ్యాయులు చేరవేశారని గుర్తు చేశారు. ఆనాడు టీచర్లు జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించేలా చేశారని చెప్పారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులు సమస్యలు ఏళ్ల తరబడి పరిష్కారం కాలేదని అన్నారు. పదేళ్లలో విద్యాశాఖ అస్తవ్యస్తమైందని, ఈ శాఖలో సమస్యలు అర్థం చేసుకుని పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు. పదేళ్లుగా టీచర్ల బదిలీలు జరగలేదని, 2017 నుంచి టీచర్ల నియామకాలు జరగలేదని చెప్పారు. తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కేవలం 55 రోజుల్లో 11 వేల టీచర్ల నియామకాలు పూర్తి చేశామని గుర్తు చేశారు. డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచాలన్న ఆలోచన ఆనాటి పాలకులకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. విద్యను లాభసాటి వ్యాపారంగా మార్చుకుని ఆధిపత్యం చెలాయించాలని ఆనాటి పాలకులు ప్రయత్నించారని ఆరోపించారు. ప్రొఫెసర్లను నియమించకుండా యూనివర్శిటీలను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ఉస్మానియా, కాకతీయ వైభవాన్ని కోల్పోయే పరిస్థితి ఆనాడు తీసుకొచ్చారని అన్నారు. చాలా చోట్ల కెజి టు పిజి వరకు ఉచిత విద్య అందడం లేదని, విద్యార్థులకు గత ప్రభుత్వం సరైన ఆహారం అందించలేదని ఆక్షేపించారు. విద్యారంగాన్ని గత ప్రభుత్వం వ్యాపారంగా మార్చుకుందని పేర్కొన్నారు.గొప్ప చరిత్ర కలిగిన ఉస్మానియా వర్సిటీ మూతపడే పరిస్థితికి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ సంఘాలు ఎప్పుడు వచ్చినా సమస్యలు విని పరిష్కరించే ప్రయత్నం చేశామని చెప్పారు. ఎక్కడైనా కొంత ఆలస్యం కావచ్చు కానీ సమస్య పరిష్కరించకుండా ఉండలేదని, తెలంగాణ పునర్నిర్మాణంలో టీచర్ల సేవలు అవసరం అని వ్యాఖ్యానించారు. అత్యంత వివాదాస్పదమైన విద్యాశాఖను తీసుకోవద్దని తనకు కొందరు సూచించారని, అయినా సరే స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రతిసమస్యను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. పదేళ్లుగా ఉన్న సమస్యలను పరిష్కరించేందుకే విద్యాశాఖను తన వద్ద పెట్టుకున్నానని తెలిపారు. తెలంగాణకు నూతన విద్యావిధానం కావాలని సిఎం పేర్కొన్నారు. అందుకే ఎడ్యుకేషన్ పాలసీని రూపొందించేందుకు ఒక కమిటీని నియమించామని అన్నారు. పేద పిల్లల జీవితాలను మార్చేలా విద్యావిధానం ఉండాలని చెప్పారు. పునాది బలంగా ఉన్నప్పుడే ఎన్ని అంతస్తులైనా కట్టొచ్చు అని, విద్య విషయంలోనూ పునాది బలంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని వ్యాఖ్యానించారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనూ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు బోధిస్తున్నామని, ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లకంటే నాణ్యమైన విద్య అందస్తామని ప్రతిజ్ఞ చేద్దామని సిఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఏటా 200 మంది టీచర్లను విదేశాలకు పంపి అక్కడి విద్యావిధానం అధ్యయనం చేసేలా ప్రోత్సహిస్తామని ప్రకటించారు. విద్యాభివృద్ధి కోసం టీచర్లు ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తానని వెల్లడించారు. ఐటీఐలు అప్‌గ్రేడ్ చేసి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌గా మార్చామని, ఎటిసిలో టాటా కంపెనీ కల్పించిన సదుపాయాలు చూస్తే తనకే మతిపోతుందని అన్నారు. 140 కోట్ల మంది జనాభా ఉన్న భారత్ ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణం సాధించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దక్షిణ కొరియాలో ఒక్క యూనివర్సిటీనే 16 స్వర్ణ పతకాలు సాధించిందని రేవంత్ రెడ్డి అన్నారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీయండని వారికి ప్రభుత్వమే అన్ని సదుపాయాలు కల్పిస్తుందని తెలిపారు. చదివితేనే భవిష్యత్ కాదని క్రీడల్లో రాణించినా భవిష్యత్ ఉంటుందని అన్నారు. క్రీడల్లో రాణించిన క్రికెటర్ సిరాజ్, బాక్సర్ నిఖత్ జరీన్ డిఎస్‌పిలుగా ప్రస్తుతం ఉన్నారని ప్రశంసించారు.తెలంగాణలో 27 వేల ప్రభుత్వ పాఠశాలలు ఉంటే వాటిలో 24 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని, కానీ ప్రైవేట్ పాఠశాలలు 11 వేలు ఉంటే వాటిల్లో 34 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దీనికి కారణం.. అయితే నేను అయ్యి ఉండాలి లేదా మీరు అయ్యి ఉండాలంటూ టీచర్లను ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. పిల్లలకు సరైన నమ్మకం కల్పించే పనులు తమ ప్రభుత్వం చేయకపోయి అయినా ఉండాలి లేదా అవన్నీ అమలు చేసినా మీ వైపు నుండి ఆలస్యం అయ్యి ఉండాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై పూర్తి స్థాయిలో నమ్మకం కల్పించలేకపోతున్నామని అన్నారు.టీచర్లు అంటే ఒక కుటుంబ పెద్దగా భావించాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో కొన్ని ఘటనలు జరిగినప్పుడు తనను ఎంతో ఆవేదన కలిగిందని అన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్నం భోజన సమయంలో పిల్లలతో కలిసి ఉపాధ్యాయులు భోజనం చేయాలని సూచించారు. అప్పుడే తప్పులు జరగకుండా ఉంటాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూల్స్‌కు ధీటుగా తీర్చిదిద్దుదామని ప్రతినబూనుదామని పిలుపునిచ్చారు. గతంలో ప్రతీ ఏటా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గేదని, కానీ తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత 3 లక్షల మంది విద్యార్థులు.. ప్రైవేటు స్కూళ్ల నుంచి ప్రభుత్వ బడుల్లోకి చేరారని హర్షం వ్యక్తం చేశారు. ఇందులో ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని అభినందించారు. టీచర్లకు జీతాలు ఇవ్వడమే కాదు.. సదుపాయాలు కూడా కల్పిస్తున్నట్లు చెప్పారు. పేదల తలరాత మార్చేది చదువు ఒక్కటే అని పేర్కొన్నారు.తాను ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనే ఈ స్థాయికి వచ్చానని సిఎం చెప్పారు. గతంలో గురుపూజోత్సవం కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారా..? అని ప్రశ్నించారు. పిల్లలు ఎక్కువ సమయం టీచర్ల వద్దే ఉంటారని అన్నారు. పిల్లలతో కలిసే టీచర్లు మధ్యాహ్న భోజనం చేయాలని సూచించారు. ప్రైవేట్ స్కూల్స్ కంటే ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎక్కువ విద్యావంతులు, సామాజిక బాధ్యత తెలిసినవారు అని పేర్కొన్నారు. టీచర్లకు జీతాలు ఇచ్చి చేతులు దులుపుకుంటే సరిపోదు అని, మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. అందుకే అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో స్వయం సహాయక సంఘాలకు నిర్వహణ బాధ్యత అప్పగించామన్నారు. ప్రతీ ఏటా రూ.130 కోట్లు స్కూల్స్ నిర్వహణకు నిధులు మంజూరు చేస్తున్నామని వెల్లడించారు. చదువొక్కటే పేదల తల రాతను, రాష్ట్రం తలరాతను మారుస్తుందని వ్యాఖ్యానించారు.

**ఒక్క గంజాయి మొక్క కూడా మొలవనివ్వను..**

ఇంజినీరింగ్ విద్యార్థులు గంజాయి పెడ్లర్‌గా మారుతున్నారని, డ్రగ్స్ వ్యసనాలు చిన్న మండలాలకు వ్యాపించిందని సిఎ రేవంత్‌రెడ్డి అన్నారు. పిల్లలను తల్లిదండ్రులు నిశితంగా పరిశీలించాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. తెలిసోతెలీకో కొంతమంది పిల్లలు డ్రగ్స్ బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో చిన్నచిన్న పట్టణాలకు డ్రగ్స్ చేరుకుంటున్నాయని పేర్కొన్నారు. తప్పుదోవ పడుతున్న పిల్లలను దారిమళ్లించాలని టీచర్లకు సూచించారు. గంజాయి, డ్రగ్స్ పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నామని చెప్పారు. తెలంగాణ గడ్డపై ఒక్క గంజాయి మొక్క కూడా మొలవనివ్వను అని పేర్కొన్నారు.తెలంగాణలో ఎక్కడ గంజాయి మొక్క మొలిచినా.. వాళ్ల సంగతి తేల్చేందుకే ఈగల్ ఫోర్స్ పనిచేస్తోందని సిఎం రేవంత్ స్పష్టం చేశారు.గురుపూజోత్సవం సందర్భంగా శిల్పకళావేదికలో ఉపాధ్యాయులతో కలిసి భోజనం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భోజనం చేశారు. ఈ సందర్భంగా సిఎం ఉపాధ్యాయులతో ముచ్చటించారు.

# గంగ వైపు గణపయ్య

జరిగే నిమజ్జనాన్ని ఉన్నతాధికారులు కమాండ్ కంట్రోల్ రూము ద్వారా పర్యవేక్షిస్తారు.

ఖైరతాబాద్‌లోని విశ్వశాంతి మహాశక్తి గణపతి ని మజ్జనంపై ప్రభుత్వ విభాగాలు ప్రత్యేక దృష్టి సా రించాయి. నిమజ్జన ఘట్టంలో కీలకమైన ఈ ఏకదంతుడిని గంగమ్మ ఒడికి తరలించేందుకు కొన్నేళ్లుగా ప్రత్యేక ప్రణాళిక అమలుపరుస్తున్నారు. ఈ క్రమంలో నేడు(6న) కూడా మధ్యాహ్నం 1.30 గంటల వరకు మహా గణపతి నిమజ్జనం పూర్తి చే యాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. బాలాపూర్ గణపతి సాయంత్రంలోపు హుస్సేన్‌సాగర తీరానికి చేరేలా ఏర్పాట్లు చేస్తున్నారు. మహా గణపతి నిమజ్జనానికి హెచ్‌ఎండీఏ ఆధ్వర్యంలో హు స్సేన్‌సాగర్‌లో 25అడుగుల లోతుకు పూడిక తీశా రు. ఖైరతాబాద్ గణేశ్ ఎత్తు, వెడల్పు కొలతలు తీసుకొని హుస్సేన్‌సాగర్‌లో పూడికతీత ప్రక్రియ ను పూర్తిచేశారు. 2 వేల మెట్రిక్ టన్నుల వ్యర్థాలను తొలగించినట్టు అధికారులు వెల్లడించారు. భక్తుల కోసం 309 మొబైల్ టాయిలెట్లు, 102 మి నీ టిప్పర్లు, 125 జేసీబీలను ఏర్పాటు చేశారు. 10,500 మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించి ప్రాసెసింగ్ యూనిట్లకు తరలించారు. చెత్త సేకరణ కో సం 5 లక్షల ట్రాష్ బ్యాగ్స్‌ను కూడా అధికారులు పంపిణీ చేశారు.బాలాపూర్ నుంచి హుస్సేన్‌సాగర్ వరకు వినాయకుడి ఊరేగింపు 19 కి.మీల ప్రధాన మార్గంతో పాటు.. గ్రేటర్ వ్యాప్తంగా 303 కి.మీలమేర గణనాథుల శోభాయాత్ర జరగనుంది. ఈ మార్గాల్లో ఈపాటికే 11,442 గుంతలు పూడ్చామని బల్దీ యా వెల్లడించింది. నిమజ్జనం రోజున నగర విధు ల్లో 14,486 మంది పారిశుధ్య కార్మికులను నియమించారు. గణేశుడి శోభాయాత్ర మార్గాల్లో అదనపు విద్యుద్దీపాలు ఏర్పాటు చేశారు. హుస్సేన్‌సాగర్‌లో అత్యవసర సేవలకు తొమ్మిది బోట్లు, ఇతర ప్రాంతాల్లోనూ ప్రత్యేక బోట్లతోపాటు డీఆర్‌ఎఫ్ టీంలను, 200 గజ ఈతగాళ్ళు అందుబాటులో ఉన్నారు. విద్యుత్ విభాగం కంట్రోల్ రూం, 9 వేల మంది సిబ్బంది, అధికారులు విధుల్లో ఉన్నారు. మహా నిమజ్జనం రోజున భక్తులకు తాగునీటికి కొ రత లేకుండా వాటర్‌బోర్డు నగరవ్యాప్తంగా 123వాటర్ క్యాంపులను ఏర్పాటు చేసింది. 35 లక్షల వాటర్ ప్యాకెట్లను అందుబాటులోకి తీ సుకురానున్నారు. శోభాయాత్ర కొనసాగే ప్రాం తాల్లో మ్యాన్‌హోల్ మూతలు పరిశీలించి అవసరమైన చోట్ల మరమ్మతు పనులు పూర్తిచేశారు. వాట ర్ లీకేజీలు, సీవరేజీ ఓవర్‌ఫ్లోలు లేకుండా ముం దస్తు తగు చర్యలు చేపట్టారు.

నిమజ్జనం రోజున 30వేల మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నారు. పోలీసు విభాగాల సిబ్బంది. పారామిలిటరీ, రిజర్వ్ ఫోర్స్‌తో పాటు జిల్లాల నుంచి పోలీసు సిబ్బంది, అధికారులతో బందోబస్తు ఏర్పా ట్లు చేశారు. నేటి (సెప్టెంబరు 6) ఉదయం 6 గం టల నుంచి రేపు (7వ తేదీ) సాయంత్రం 6 గం టల వరకు నగరంలో మద్యం, కల్లు, విక్రయాలు నిలిపి వేయాలని పోలీసు కమిషనర్లు ఆదేశాలు జారీచేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యం లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ వెంకటి తెలిపారు. ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్డు పరిసరాల మార్గాల్లో దాదాపు 44 వైద్య శిబిరాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. భక్తుల కోసం 7 మెడికల్ క్యాంపులు, అత్యవసర పరిస్థితులో రోగులను ఉస్మానియా, గాంధీ ఆస్పత్రులకు తరలించడానికి అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. 56,187 తాత్కాలి క లైట్లను ఏర్పాటు చేశారు. 839.42 కి.మీ. పొడవునా చెట్ల కొమ్మలను తొలగించి, మార్గాల్లో 100 శాతం వెలుగు ఉండేలా చూశారు. పనిచేసే వర్క ర్లు, క్రేన్ ఆపరేటర్లకు విశ్రాంతి ఏర్పాట్లు చేశారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో 1,80,000కుపైగా విగ్రహా లు సురక్షితంగా నిమజ్జనం చేసినట్లు అధికారులు తెలిపారు. భద్రతకు సంబంధించి పోలీ సు భద్రత, షీ టీమ్స్ ఇతర బృందాలు ఏర్పాటు చేశారు.

# కెసిఆరే సుప్రీం

హైదరాబాద్: బిఆర్‌ఎస్ పార్టీకి అధినేత కెసిఆరే సుప్రీం అని మాజీ మంత్రి, బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎ తన్నీరు హరీష్‌రావు ఉద్ఘాటించారు. ఎవరి విషయంలోనైనా నిర్ణయం పార్టీదేనని,సొంత నిర్ణయాలు ఉండబోవని స్పష్టం చేశారు. ప్రజలకు సేవ చేయడమే తనకు కెసిఆర్ నేర్పించారని చె ప్పారు. లండన్ పర్యటనలో భాగంగా బిఆర్‌ఎస్ ఎన్‌ఆర్‌ఐ నే తలు నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంతోపాటు, ప్రవాస బిఆర్‌ఎస్ నేతలతో హరీష్‌రావు ఇష్టాగోష్టిగా మాట్లాడారు. బిఆర్‌ఎస్ పార్టీకి ఆటుపోట్లు కొత్తేమి కాదని అన్నారు. కేసులకు భయపడని చరిత్ర గులాబీ శ్రేణులదని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ పార్టీకి ఎప్పటికైనా సుప్రీం కేసీఆరేనని తెలిపారు. రాష్ట్రంలో పాలనను గాలికి వదిలి రేవంత్ రెడ్డి ప్రభు త్వం కమిషన్లు, ఎంక్వైరీలతో కాలం వెళ్లదీస్తోందని ఆరోపించారు. పదేళ్ల బిఆర్‌ఎస్ పాలనను, ప్రస్తుత కాంగ్రెస్ పాలన ను ప్రజలకు గమనిస్తున్నారని అన్నారు. కాళేశ్వరం అంటే రూ.లక్ష కోట్లు పోయాయని దుష్ప్రచారం చేస్తున్నారని మం డిపడ్డారు.మేడిగడ్డ మూడు పిల్లర్లు కుంగితే రేవంత్‌రెడ్డి స ర్కార్ రాద్ధాంతం చేస్తోందని ధ్వజమెత్తారు. మూడు నాలుగు వందల కోట్లలో మేడిగడ్డ రిపేర్ అయిపోతుందని, కానీ కాం గ్రెస్ ప్రభుత్వ రిపేర్ చేయడం లేదని మండిపడ్డారు. కాళేశ్వ రం అంటే లక్ష లక్ష కోట్ల రూపాయలు పోయాయని దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల ప్రయోజనాలు దెబ్బ తినే విధంగా రాజకీయాలు చేయకూడదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మూడు బారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్‌లు, 21 పంపు హౌస్‌లు, 203 కిలోమీటర్ల టన్నెలు, 1500 కిలోమీటర్స్ గ్రావిటీ కెనాల్, 98 కిలోమీటర్స్ గ్రావిటీ కెనాల్ 600 మీటర్ల ఎత్తుకు లిఫ్ట్ చేయడం అని పేర్కొన్నారు. కాళేశ్వరంలో 141 టిఎంసిల నీటి నిల్వ సామర్థ్యం ఉందని చెప్పారు. మల్లన్న సాగర్ నుంచి మూసీకి నీళ్లు తీసుకెళ్తానని రేవంత్ రెడ్డి అన్నారని, రూ.7 వేల కోట్లతో టెండర్లు కూడా పిలిచారని అన్నారు. కాళేశ్వరం కూలిపోతే రేవంత్‌రెడ్డి మల్లన్న సాగర్ నుంచి నీళ్లను మూసీకి ఎలా తీసుకెళ్తారని ప్రశ్నించారు. గంధమల్ల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు..

దానికి ఆధారం కాళేశ్వరం.. మల్లన్న సాగరే కదా..? అని అడిగారు. కాళేశ్వరం లేకున్నా రికార్డ్ పంట పండిందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అంటున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒక చెరువు దగ్గర ఒక చెక్ డ్యాం కట్టారా.. ఒక ప్రాజెక్టు కట్టారా..? అని నిలదీశారు. మరి ఇంత పంట ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు. పది సంవత్సరాల్లో బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన కృషి వల్ల ఇంత పంట పండిందని తెలిపారు. రికార్డ్ స్థాయిలో పంట పండడంలో కాళేశ్వరం ప్రాజెక్టు ప్రభావం ఉందని, కేవలం మూడు బ్యారేజీల్లో.. ఒక్క బ్యారేజీలో మాత్రమే మూడు పిల్లర్లు కుంగాయని చెప్పారు. శాసనమండలిలో ఎంఎల్‌సి కోదండరాం.. అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టు గురించి ప్రశ్న అడిగితే.. అవి బాగానే ఉన్నాయని, ఎలాంటి ఇబ్బంది లేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి జవాబు ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వమే కట్టి, ఆ పార్టీ హయాంలోనే కూలిన కడెం, ఎల్లంపల్లి, పెద్దవాగు ప్రాజెక్టుల పరిస్థితి ఏమిటి..? అని ప్రశ్నించారు. తెలంగాణలో అవినీతి విపరీతంగా పెరిగిపోయిందని, ఏ శాఖలో చూసినా అవినీతి పెరిగిపోయి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని హరీష్‌రావు అన్నారు.

**పాలకులే నెగెటివ్ మైండ్ సెట్‌తో ఉంటే అభివృద్ధి ఎలా సాధ్యం**

రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల ప్రయోజనాలు దెబ్బతినే విధంగా రాజకీయాలు చేయకూడదని మాజీ మంత్రి, బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎ హరీష్‌రావు అన్నారు. కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ అనేక అద్భుతాలు సాధించిందని తెలిపారు. పాలకులే నెగెటివ్ మైండ్ సెట్‌తో ఉంటే అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు.కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ అనేక అద్భుతాలు సాధించిందని తెలిపారు. ఒకప్పుడు బెంగాల్ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది అనే నానుడి ఉండేదని, కానీ, కెసిఆర్ పాలనతో 'తెలంగాణ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది అనే వరకు తెచ్చామని చెప్పారు. గత 10 ఏండ్లలో తలసరి ఆదాయంలో తెలంగాణ రాష్ట్రం దేశంలో అగ్రగామిగా ఉందని వ్యాఖ్యానించారు. తలసరి విద్యుత్ వినియోగంలో కూడా దేశంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందని, జిఎస్‌డిపి గ్రోత్‌లో తెలంగాణకు దరిదాపులో కూడా ఏ రాష్ట్రం లేదని పేర్కొన్నారు.

నల్లా ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని కెసిఆర్ అందించారని, మేనిఫెస్టోలో పెట్టుకోకపోయినా ఇంటింటికీ తాగునీరు అందించిన గొప్ప నాయకుడు కెసిఆర్ అని వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో వచ్చే ఎన్నికల నాటికి ప్రతి ఇంటికి నల్లా ద్వారా నీళ్లు ఇవ్వకపోతే ఓట్లు అడుగను అని చెప్పిన గొప్ప నాయకుడు కెసిఆర్ అని, మిషన్ భగీరథ కార్యక్రమంతో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని అందించి చూపించారని తెలిపారు. రైతుల కోసం దేశంలోనే నేరుగా నగదు బదిలీ చేసిన ఒకే ఒక కార్యక్రమం రైతుబంధు అని వ్యాఖ్యానించారు. గ్రీన్ కవర్ పెంచడం ద్వారా ఓట్లు రావు అని, కానీ భవిష్యత్ తరాల కోసం పచ్చదనాన్ని అందించిన ఏకైక నాయకుడు కెసిఆర్ అని పేర్కొన్నారు. ఆరోగ్యంలో కూడా మాతా శిశు మరణాల రేటును తగ్గిస్తూ దేశంలో మూడో స్థానంలో వచ్చామని తెలిపారు. ఇప్పటికీ బిఆర్‌ఎస్ అధికారంలో ఉండి ఉంటే ఇప్పటివరకు నంబర్ వన్ అయ్యేవాళ్లం అని పేర్కొన్నారు.ఇప్పుడున్న ప్రభుత్వం పనిచేయడంపై దృష్టి సాధించకుండా గూగుల్ ప్రచారంపై దృష్టిపెట్టడం దురదృష్టం అని మండిపడ్డారు. హైడ్రాతో హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ కుప్పకూలిందని విమర్శించారు. తెలంగాణలో ఒక ఎకరం అమ్మితే..ఆంధ్రాలో ఒక ఎకరా అమ్మితే తెలంగాణలో పదెకరాలు వచ్చేది అని అనేవారు అని, ఇప్పుడు తెలంగాణలో ఒక ఎకరం అమ్మితే ఆంధ్రలో పది ఎకరాలు కొనవచ్చని హరీష్‌రావు అన్నారు. ఎన్నారైలు తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు ఎందుకు పెట్టడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

# బిసి రిజర్వేషన్ల తరువాతే స్థానిక సమరం

సభ్యత్వం గురించి ప్ర శ్నించగా, నాగేందర్ తన పదవికి రాజీనామా చేసి తిరిగి పోటీ చేయాలన్న ఆసక్తితో ఉన్నారని ఆయన చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై సిబిఐ విచారణ మినహా మరో మార్గం లేదని ఆయన తెలిపారు. సిబిఐలో కొన్ని లొసుగులు ఉన్నాయని, అయితే సిబిఐ కాకుండా, రాష్ట్ర విచారణ సంస్థతో విచారణ చేయిస్తే ప్రతిపక్షంపై కక్ష కట్టారని తమను బద్నాం చేస్తారని ఆయన మరో ప్రశ్నకు సమాధానంగా అన్నారు. సిబిఐ నిష్పక్షపాతంగా వ్యవహరిస్తుందని ఆశిస్తున్నానని ఆయన తెలిపారు. ఇంత కాలం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని ఆరోపించిన బిజెపి నాయకులు, కేంద్ర మంత్రులు జి. కిషన్‌రెడ్డి, బండ్ సంజయ్ చొరవ తీసుకుని త్వరితగతిన విచారణ పూర్తయి నివేదిక వచ్చేలా చూడాలని ఆయన సూచించారు.కాళేశ్వరం కమిషన్ నివేదికపై సిబిఐ విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంతో ప్రజల దృష్టిని మరల్చేందుకు కెసిఆర్ కుటుంబం నాటకం చేస్తున్నదన్న అనుమానాన్ని ఆయన వ్యక్తం చేశారు. ప్రజలను నమ్మించే అలవాటు మొదటి నుంచీ కెసిఆర్ కుటుంబానికి ఉందన్నారు. మాజీ మంత్రి టి. హరీష్ రావు, మాజీ ఎంపి సంతోష్ కుమార్ ఎలా దోచుకున్నారో కవిత చెప్పి మంచి పని చేశారని అన్నారు. కవితను తమ పార్టీలో చేర్చుకోబోమని ఆయన తెలిపారు. పార్టీ అధిష్ఠానం సంకేతాలతోనే తాను చెబుతున్నానని ఆయన మరో ప్రశ్నకు సమాధానంగా అన్నారు.

## ఇందిరమ్మ రాజ్యమంటే వేధింపులు, బెదిరింపులా..?: ఎంఎల్‌సి కవిత

ఇందిరమ్మ రాజ్యమంటే వేధింపులు, బెదిరింపులా..? అని ఎక్స్ వేదికగా ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. యూరియా కొరతపై ప్రశ్నించడమే నేరమా..? అని నిలదీశారు.యూరియా కొరతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రైతు లక్ష్మణ్ యాదవ్ నిలదీశాడని పోలీసులు ఇంటికి వెళ్లి వేధింపులకు గురి చేశారని మండిపడ్డారు.ఈ మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోన్న దుర్మార్గమిది అంటూ ఎక్స్‌లో వీడియోను పోస్టు చేశారు. కాంగ్రెస్ నాయకుడు ఫిర్యాదు చేయడమే ఆలస్యం అన్నట్టుగా పోలీసులు చట్టవ్యతిరేక చర్యలకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి దారుణాలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేశారు. పాలకుల మెప్పుకోసం ప్రజలను ఇబ్బంది పెడితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్న విషయం గుర్తు పెట్టుకోవాలని అధికారులను హెచ్చరించారు.

## ఈనెల 7న సంపూర్ణ చంద్రగ్రహణం

2022 నుంచి ఇప్పటివరకు జరగని సుదీర్ఘ సంపూర్ణ చంద్ర గ్రహణం ఈనెల 7,8 తేదీల్లో దేశం లోని అన్ని ప్రాంతాలకు కనువిందు చేయనుంది. 2018 జులై 27 తరువాత దేశం లోని అన్ని ప్రాంతాలకు సంపూర్ణ చంద్ర గ్రహణం సందర్శించే అవకాశం రావడం ఇదే మొదటిసారి అని ఖగోళశాస్త్రవేత్తలు వెల్లడించారు. తదుపరి సంపూర్ణ చంద్రగ్రహణం 2028 డిసెంబర్ 31న జరుగుతుందని ఆస్ట్రానామికల్ సొసైటీ ఆఫ్ ఇండియా (ఎఎస్ఐ) పబ్లిక్ అవుట్‌రీచ్ అండ్ ఎడ్యుకేషన్ కమిటీ చైర్ దివ్య ఒబెరాయ్ వెల్లడించారు. గ్రహణాలు అరుదుగా జరుగుతుంటాయి. ప్రతిసారి సంపూర్ణ గ్రహణం ఏర్పడదు. ఎందుకంటే సూర్యుని చుట్టూ పరిభ్రమించే భూ కక్ష కు 5 డిగ్రీలు ఏటవాలుగా చంద్రుని కక్ష ఉంటుందని చెప్పారు. సూర్యునికి, చంద్రునికి మధ్య భూమి వచ్చినప్పుడు దాని నీడ చంద్రునిపై పడి చంద్రగ్రహణం సంభవిస్తుందన్నారు. 7 వ తేదీ రాత్రి 8.58 గంటలకు చంద్రగ్రహణం ప్రారంభమవుతుందని చెప్పారు.

ఈ సంపూర్ణ చంద్ర గ్రహణాన్ని వీక్షించడానికి ఎలాంటి సాధనాలు అవసరం లేదని నేరుగా చూడవచ్చని సైన్స్, కమ్యూనికేషన్, పబ్లిక్ అవుట్ రీచ్, ఎడ్యుకేషన్ సెక్షన్ హెడ్ నీరజ్ మోహన్ రామానుజం వివరించారు. పాక్షిక గ్రహణం 7 వ తేదీ రాత్రి 9.57 నుంచి కనిపిస్తుందని, సంపూర్ణ గ్రహణం రాత్రి 11.01 నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. 11.01 నుంచి 12.23 గంటల వరకు 82 నిమిషాల పాటు సంపూర్ణ చంద్రగ్రహణం ఉంటుందని, పాక్షిక గ్రహణం దశ రాత్రి 1.26 గంటలకు పూర్తవుతుందని, 8 వ తేదీ తెల్లవారు జామున 2.25 గంటలకు గ్రహణం వీడిపోతుందని వివరించారు. సింగిల్ వెబ్ పేజీ ద్వారా ఈ గ్రహణం ప్రత్యక్ష ప్రసారం ప్రజలు సందర్శించడానికి వీలుగా ఏర్పాట్లు చేశారు. భారత దేశంలో చంద్రగ్రహణం వేళ ప్రజలు అనేక విశ్వాసాలతో నియమాలు పాటిస్తుంటారు. ఆహారం, నీళ్లు తీసుకోకుండా ఉపవాసం ఉంటారు. దుష్టశక్తి ఆవరిస్తుందన్న భయంతో ఎక్కడికీ వెళ్లరు. కొందరు గర్భిణులకు, పుట్టబోయే బిడ్డలకు గ్రహణం ప్రమాదమని భావిస్తుంటారు.

## చత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

%చత్తీస్‌గఢ్ రాష్ట్రం, నారాయణపూర్ జిల్లాలో శుక్రవారం ఉదయం భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోలు మృతి చెందారు. మృతుల్లో మావోయిస్టు పార్టీకి చెందిన అగ్రనాయకులు ఉన్నట్లు తెలుస్తోంది. ఎదురుకాల్పుల్లో గాయపడిన పలువురు మావోలు తప్పించుకున్నట్లు పోలీసు బలగాలు చెబుతున్నాయి. తప్పించుకున్న వారి కోసం బలగాలు గాలింపు చర్యలు చేపట్టారు.. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో పోలీసులు భారీగా మందుగుండు సామగ్రితో పాటు ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.

## భారత్, రష్యాలను కోల్పోయాం

ట్రూత్ లో పోస్ట్ పె ట్టారు. దీంతో భారతదేశం, రష్యా, చైనా మ ధ్య సంబంధాలు బలపడుతున్నాయని ట్రంప్ బహిరంగంగా అంగీకరించినట్లు ఈ వ్యాఖ్య లు చెబుతున్నాయి. ఉక్రెయిన్‌యుద్ధం, ప్ర పంచ వాణిజ్యంలో ట్రంప్ విధానాల ను విభేదిస్తున్న మూడు దేశాల అధినేతలు వివిధ స్థా యిలలో ఇంధనం నుంచి, భద్రత వరకూ పలు రంగాలలో సహకారంపై బహిరంగంగా చర్చించిడం గమనార్హం.

దశాబ్దాలుగా అమెరికా భారతదేశాన్ని బలమైన శక్తిగా ఎదుగుతున్న చైనా ను దీటుగా ఎదుర్కొనే మిత్రదేశంగా భావిస్తూ వచ్చింది. అమెరికాలో రిపబ్లికన్లు అధికారంలో ఉన్నా, అటు డెమొక్రటిక్ లు అధికారంలో ఉన్నా ఆయా ప్రభుత్వాలు భారతదేశాన్ని వ్యూహాత్మక భాగస్వామిగా భావించి పెట్టుబడులు పెడుతూ వచ్చాయి. అమెరికా అధ్యక్షుడుగా మొదటి సారి పదవీ కాలంలో ట్రంప్ కూడా భారతదేశాన్ని కీలక మిత్రదేశంగా అక్కున చేర్చుకున్నాడు. 2019లో హూస్టన్ లో జరిగిన హౌడీ మోడీ ర్యాలీలో ట్రంప్, మోదీ చెట్టపట్టాలు వేసుకుని కన్పించారు. జపాన్, ఆస్ట్రేలియా తో పాటు భారతదేశాన్ని కలుపుకుని అమెరికా చతుర్భుజ భద్రతా చర్చలు (క్వాడ్)ను పునరుద్ధరించారు కూడా. అయినా ఇటీవల కొన్ని పరిణామాలతో సంబంధాలు బెడిసికొట్టాయి. రష్యా నుంచి భారతదేశం చమురు దిగుమతి చేసుకోవడాన్ని ట్రంప్ జీర్ణించుకోలేక పోయారు.

దీంతో భారతదేశం దిగుమతులపై భారీ సుంకాలు విధించడం తో సంబంధాలు మరింత క్షీణించాయని నిపుణులు పేర్కొంటున్నారు. ట్రంప్ రెండో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి భారతీయ వస్తువులపై ఏకంగా 50 శాతం సుంకాలను విధించారు. రష్యా నుంచి చమురు దిగుమతులు చేసుకుంటుందన్న లక్ష్యంతో 25 శాతం, పరస్పర సుంకాలు, అదనంగా 25 శాతం సుంకాలు విధించారు. ప్రపంచంలో మరో ఏ వాణిజ్య భాగస్వామి పట్ల ఇంత కఠినంగా వ్యవహరించకపోవడం గమనార్హం. ఇంధన వాణిజ్యం భారత అమెరికా దేశాల మధ్య ప్రధానంగా చిచ్చురేపింది. రష్యానుంచి చమురు చౌకగా కొనుగోలు చేయడం ద్వారా ఉక్రెయిన్ పై యుద్ధంలో రష్యాకు నిధులు సమకూరుస్తోందని ట్రంప్ ఆరోపించారు. భారత్ పై కక్ష కట్టిన ట్రంప్, రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటున్న చైనా, యురోపియన్ దేశాల పట్ల మరో విధంగా ఎందుకు ప్రవర్తిస్తున్నదన్న భారత్ ప్రశ్నకు సమాధానం చెప్పే స్థితిలో ట్రంప్ లేకపోవడం విశేషం.

## సత్య నాదెళ్ల, సుందర్ పిచాయ్ కు ట్రంప్ విందు

%మైక్రోసాఫ్ట్ సిఈఓ సత్య నాదెళ్ల, గూగుల్ చీఫ్ సుందర్ పిచాయ్ లను అమెరికా ప్రెసిడెంట్ డోనాల్డ్ ట్రంప్ ప్రశంసలతో ముంచెత్తారు. ఇద్దరు భారతీయ– అమెరికన్ టెక్నాలజీ ఎగ్జిక్యూటివ్ లు డోనాల్డ్ ట్రంప్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. టెక్, కృత్రిమ మేధస్సు రంగాలకు ఆయన విధానాలను ప్రశంసించారు. అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ గురువారం వైట్ హౌస్ లో టెక్నాలజీ ఎగ్జిక్యూటివ్ ల శక్తిమంతమైన బృందానికి ఘనమైన విందు ఇచ్చారు. హై ఐక్యూ గ్రూప్ అమెరికన్ వ్యాపార రంగంలో విప్లవానికి నాయకత్వం వహిస్తోందని ఆయన ప్రశంసించారు. ట్రంప్ ఇచ్చిన విందు ముందు రౌండ్ టేబుల్ సమావేశంలో ఫస్ట్ లేడీ మెలానియా ట్రంప్, సత్య నాదెళ్ల, సుందర్ పిచాయ్ లతో పాటు మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిలియనీర్ బిల్ గేట్స్, మెటా సిఈఓ మార్క్ జుకర్ బర్గ్, ఆపిల్ సిఈఓ టిమ్ కుక్ ఇతరులు హాజరయ్యారు. వీరందరితో జరిగిన సమావేశంలో ప్రెసిడెంట్ ట్రంప్ మాట్లాడుతూ ఇంతమంది తెలివైన మేధావుల పట్ల తాను చాలా గర్వపడుతున్నానని అన్నారు.ఇది ఖచ్చితంగా అతి విశిష్ఠమైన ఐక్యూ గ్రూప్ అని ప్రశంసించారు. ఇంత మంది మేధావులతో సంభాషించడం గౌరవంగా ఉందని అన్నారు.వారంతా వ్యాపారంలో అగ్రగణ్యులు, మేధావులు అని, కీలకమైన రంగాల్లో విప్లవానికి నాయకత్వం వహిస్తున్నారని ట్రంప్ మెచ్చుకున్నారు. ప్రారంభ వ్యాఖ్యలు చేసిన తర్వాత టెక్నాలజీ రంగంలో వారంతా తన ఆలోచనలను పంచుకోవాలని ఆహ్వానించారు.సుందర్ పిచాయ్ సంక్షిప్తంగా మాట్లాడుతూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ –ఏఐ– భవిష్యత్ లో అద్భుతాలను సృష్టిస్తుందని, అమెరికా ఈ రంగంలో అందరికంటే ముందు ఉండాలని సూచించారు. ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో చాలా పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతున్నదని మెచ్చుకున్నారు. జూనలై నెలలో అమెరికా ప్రెసిడెంట్ ఆవిష్కరించిన ఏఐ యాక్షన్ ప్లాన్ ఈ దిశలో గొప్ప ప్రారంభం అని పిచాయ్ అభివర్ణించారు. తాము అంతా కలిసి పని చేయడానికి ఎదురు చూస్తున్నమని అంటూ పిచాయ్ ట్రంప్ నాయకత్వానికి ధన్యవాదాలుతెలిపారు.ట్రంప్ సత్యనాదెళ్ల ను చూసి మైక్రోసాఫ్ట్ సాధించిన ప్రగతిని ప్రశంసించారు. ఒకప్పుడు 28 డాలర్లుగా ఉన్న మైక్రోసాఫ్ట్ స్టాక్స్ ప్రస్తుతం 500 డాలర్లుగా ఉందని పేర్కొన్నారు. అత్యున్నత సాంకేతిక సంస్థల అగ్ర నాయకులను ఒక చోట చేర్చినందుకు, ఈ రంగంలో అమెరికా ప్రెసిడెంట్ అనుసరిస్తున్న విధానాలకు ట్రంప్ కు నాదెళ్ల కృతజ్ఞతలు తెలిపారు. పారిశ్రామికాభివృద్ధికి దోహదపడేది కేవలం ఆవిష్కరణలే కాదని, ప్రెసిడెంట్ ట్రంప్ ప్రభుత్వం ప్రపంచవ్యాప్తంగా మార్కెట్ కు యాక్సెస్ అందించిందని నాదెళ్ల తెలిపారు. నాదెళ్ల అనంతరం బిల్ గేట్స్ మాట్లాడుతూ తన కెరీర్ లో రెండో దశలో ఉన్నానని, అన్నారు.

సత్యమేవ జయతే



## వికారాబాద్ పట్టణంలోని బసవేశ్వర చౌరస్తా వద్ద మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్వికారాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం రోజున బీజేపీ మండల అధ్యక్షులు శివరాజ్ గౌడ్ గారి ఆధ్వర్యం లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మోడీ ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడంపై హర్షిస్తూ, మండల అధ్యక్షులు శివరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద్ రెడ్డి గారు మాట్లాడుతూ న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో పాల ఉత్పత్తుల నుండి ఆటోమొబైల్స్ వరకు జీఎస్టీ రేట్లపై కీలక నిర్ణయం తీసుకున్నారని పేద , మధ్యతరగతి వారికి చాలా ఉపయోగ పడింది అని తెలిపారు ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు సెన్సార్ బోర్డ్ మెంబర్ బస్వలింగం,కౌన్సలర్ శ్రీదేవి అక్క,మాజీ సర్పంచులు విజయ్ రాజ్ , బుచ్చిరెడ్డి గారు , మండల ప్రధాన కార్యదర్శులు గోపాల్ ,శ్రీశైలం, యాదగిరి మరియు నాయకులు పాల్గొన్నారు..

## వికారాబాద్ పట్టణంలోని బసవేశ్వర చౌరస్తా వద్ద మోడీ చిత్రపటానికి పాలాభిషేకం:





సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్వికారాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం రోజున బీజేపీ మండల అధ్యక్షులు శివరాజ్ గౌడ్ గారి ఆధ్వర్యం లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మోడీ ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడంపై హర్షిస్తూ, మండల అధ్యక్షులు శివరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద్ రెడ్డి గారు మాట్లాడుతూ న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో పాల ఉత్పత్తుల నుండి ఆటోమొబైల్స్ వరకు జీఎస్టీ రేట్లపై కీలక నిర్ణయం తీసుకున్నారని పేద , మధ్యతరగతి వారికి చాలా ఉపయోగ పడింది అని తెలిపారు ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు సెన్సార్ బోర్డ్ మెంబర్ బస్వలింగం,కౌన్సలర్ శ్రీదేవి అక్క,మాజీ సర్పంచులు విజయ్ రాజ్ , బుచ్చిరెడ్డి గారు , మండల ప్రధాన కార్యదర్శులు గోపాల్ ,శ్రీశైలం, యాదగిరి మరియు నాయకులు పాల్గొన్నారు..

## లిఉపాధ్యాయ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన, వికారాబాద్ బాలల సంఘం.



వికారాబాద్... సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.. శుక్రవారం సర్వేపల్లి రాధాకృష్ణ గారి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ మధు కాలనీలో బాలలకు, బాలికలకు చాక్లెట్లు పంచడం జరిగింది. ఈ సందర్భంగా బాలల సంఘం నాయకురాలు సింధు మట్లాడుతూ ప్రపంచంలో వేల వృత్తులు ఉన్నా అందరినీ తయారు చేసేది ఉపాధ్యాయ వృత్తే. అందుకే వృత్తి అంటే అందరికీ ఎంతో గౌరవం. సైన్స్, జ్ఞానం ఆదరంగా మాత్రమే జీవితం ఆనందంగా సాగుతుంది. బాలలు ఎల్లపుడు ఆటలు పాటలు పాడుతూ ఎగురుతూ ఉండాలి. ఆట పాటలతో చదువుతూ ఉండాలి. అందరికీ ఉపాధ్యాయ దినోత్సవం శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో బాలలు సింధు, చాణక్య వీర్, చ్చుటికి, హేమలత హర్షవర్ధిని, సోనీ, లోప, కేవీపీస్ జిల్లా అధ్యక్షులు నవీన్ కుమార్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# తాండూర్ బీసీల అభ్యున్నతి మార్గదర్శకులు మాణిక్ రావు

**%-% బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్**

**%-% జయంతిలో బీసీ సంఘం నేతల నివాళులు..**

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. తాండూరు, : బీసీల అభ్యున్నతికి మార్గం చూపిన మహా నాయకుడు స్వర్గీయ మాణిక్ రావు అని బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ అన్నారు.

శుక్రవారం మాణిక్ రావు 95వ జయంతి సందర్భంగా తాండూరు పట్టణం చించొల్లి రోడ్డు మార్గంలో ఉన్న మాణిక్ కావు విగ్రహానికి కందుకూరి రాజ్ కుమార్ బీసీ సంఘం నేతలతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీసీల అభ్యున్నతి కోసం స్వర్గీయ మాణిక్ రావు చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. 1978లోనే అసెంబ్లీలో బీసీల రిజర్వేషన్ల అంశాన్ని ధైర్యంగా లేవనెత్తారని గుర్తుచేశారు. బీసీల అభ్యున్నతికి ఆయన వేసిన బాటలే నేటికి మార్గదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. అదేవిధంగా 1964లో శాసనమండలి సభ్యులుగా, 1969లో తెలంగాణ తొలిదశ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి.. 3 నెలల జైలు శిక్ష అనుభవించిన విషయాలను గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పీవీ నర్సింహారావు, జలగం వెంగళరావు, మర్రి



చెన్నారెడ్డిలు ముఖ్యమంత్రులుగా ఉన్న హాయాంలో 14 ఏండ్లు మంత్రిగా, 3 సార్లు ఎమ్మెల్యేగా, విధాన మండలి సభ్యులుగా పనిచేసి తాండూరు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడుగా నిలిచారని అన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు సయ్యద్ షకూర్, మహిళ అధ్యక్షురాలు అనిత, జిల్లా మహిళ నాయకురాలు నర్సమ్మ, ఉపాధ్యక్షురాలు మంజుల, విజయలక్ష్మీ, కార్యదర్శి జగదీశ్వరి, బీసీ యువత నాయకులు రాము ముదిరాజ్, మంతటి రాజు, దుబాయి వెంకట్, అంజి, రాజు, హరిప్రసాద్, విఘ్నేష్, తదితరులు పాల్గొన్నారు..

# కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధికి కృషి చేస్తుంది.

**కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధికి కృషి చేస్తుంది.**

**పేదప్రజల పై పన్నుల భారం తగ్గించేందుకు జిఎస్టీలో మార్పులు చేసింది**

సత్య మేవ జయతే. నారాయణ ఖేడ్ నారాయణఖేడ్ పట్టణంలో శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు సిందోల్ దశరథ్, పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ అధ్యక్షతన ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పత్రీ రామక్రిష్ణపాల్గొన్నారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ జీఎస్టి తగ్గింపు ద్వారా ధరలు తగ్గి ప్రజలకు మేలు జర్నుతుందన్నారు.కేంద్ర ప్రభుత్వం పేదల అభివృద్ధికి కృషి చేస్తుందని రాష్ట్రంలో కూడా రాబోయేది బీజేపీ ప్రభుత్వమే అని అన్నారు.ఈ కార్యక్రమంలో సగుణకర్, మాణిక్,వడ్ల సాయందర్,పవన్, సిద్దయ్య స్వామి,నాందేవ్,వెంకట్ రెడ్డి, అరవింద్,కమ్మ సాయి, విజయ్,మోహన్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా మనూరు మండలం నుండి ముగ్గురు ఎంపిక...

**జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు త్రివేణికి సన్మానం చేస్తున్న జిల్లా కలెక్టర్ ప్రవీణ్య.ఎమ్మెల్సీ అంజిరెడ్డి. డీఈవో వెంకటేశ్వర్లు**

సత్య మేవ జయతే. మనూర్.. జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా మనూరు మండలం నుంచి ముగ్గురు ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనట్లు ఎంఈఓ రాజశేఖర్ సెట్ కార్ తెలిపారు శుక్రవారం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రధానోత్సవం లో మనూరు మండలంలోని ఉసిరిక పల్లి పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న త్రివేణి. ఏలుగోయ్ పాఠశాలలో నిధులు నిర్వహిస్తున్న %య ఎ% ప్రసాద్. సెలిగిరా పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న %ఎ%.నర్సింలు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనట్లు తెలిపారు జిల్లా కలెక్టర్ ప్రావిణ్య. ఎమ్మెల్సీ అంజిరెడ్డి. డీఈవో వెంకటేశ్వర్లు చేతుల మీదుగా సన్మానం మేమంటో అందజేయడం జరిగిందన్నారు జిల్లా ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులు మాట్లాడుతూ జిల్లా ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం చాలా సంతోషకరమన్నారు తమపై మరింత బాధ్యత పెరిగిందని విద్యాభివృద్ధికి మరింత కృషి చేస్తావని సంతోషం వ్యక్తం చేశారు



# రెండవ రోజుకు చేరిన మిషన్ భగీరథ కార్మికుల నిరసన ...



సత్య మేవ జయతే. మనూర్ సంగారెడ్డి జిల్లా లో నారాయణ ఖేడ్ నియోజకవర్గం పరిధిలోని మనూర్ లో ఉన్న మిషన్ భగీరథ కార్మికులు పెండింగ్ లో వున్న వేతనాలు వెంటనే చెలించాలని మిషన్ భగీరథ కార్మికులు నిరసన కార్యక్రమం రెండవ రోజు చేపట్టారు. మనూర్ మండల పరిధిలోని బోరంచ గ్రామ శివారులో వున్న మిషన్ భగీరథ కార్మికులకు గత నాలుగు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని అన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో ని 184గ్రామాలకు బోరంచ నుంచి మిషన్ భగీరథ నీరు సరఫరా అవుతుందని, గురువారం ఇంటెక్ వెల్ నిలిపి వేసి నిరసన తెలుపుతున్నామన్నారు. సంబంధిత అధికారులు స్పందించి పెండింగ్ లో వున్న వేతనాలు వెంటనే విడుదల చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల మిషన్ భగీరథ కార్మికులు పాల్గొన్నారు.పల్లెల్లో పరేషాన్ మిషన్ భగీరథ నీళ్లు బంద్

**గ్రామా పాలన అధికారులకు నియామక పత్రాలు రాష్ట్ర ముఖ్య మంత్రి గారి చేతుల మీదుగా అందుకోనున్నారని, వికారాబాద్ జిల్లా నుండి మూడు బస్సులను జెండా ఊపి ప్రారంభించిన జిల్లా అధనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ..**





సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..శుక్రవారము ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ గౌరవ ఎనుముల రేవంత్ రెడ్డి ఈ రోజు హిటెక్స్ , మాదాపూర్ నందు గ్రామా పాలన అధికారుల పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తున్న నేపథ్యంలో వికారాబాద్ జిల్లా నుండి మూడు బస్సులలో మొత్తం 139మంది అభ్యర్థులు మరియు నోడల్ ఆఫీసర్ లు పోలీస్ సిబ్బంది తో కలిసి బయలు దేరారని అయన తెలిపారు. ఈ కార్యక్రమము లో జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్,డి ఆర్ ఓ మంగీ లాల్, ఏ ఓ పర్వీన బేగం, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు..

## వికారాబాద్..లో ఈద్ మిలాద్ ర్యాలీ లో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్..



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..ఈద్ మిలాద్ ఉన్ నబీ సందర్భంగా వికారాబాద్ పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ ఈద్ మిలాద్ ప్రతి ఒకరికి శుభాకాంక్షలు తెలిపారు మత పెద్దలు వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

**విఘ్నేశ్వరుడికి విశేష పూజలు**

**ఘనంగా పూజలు... పాల్గొన్న కర్ణం కిషోర్ కుటుంబ సభ్యులు**



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా ప్రతినిధి : వినాయక చవితిని పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా కేంద్రంలో బుధవారం నాడు వినాయకుడి విగ్రహాలు నెలకొల్పారు. ఈ సందర్భంగా మండపాలు ఇళ్లల్లో భక్తులు విగ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ మేరకు వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ నాయకులు కర్ణం కిషోర్ కుటుంబ సభ్యులతో కలిసి ఎం ఐ జి ఇంద్ర నగర్ లో కొలువుదీరిన గణనాధుని దర్శించుకుని కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కారణం కిషోర్ మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అన్నారు. కులాలు మతాలకు అతీతంగా సోదర భావంతో వినాయక ఉత్సవాలు నిర్వహించుకోవడం భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనం అన్నారు. అనంతరం స్వామి వారి ఆశీస్సులు తీర్థప్రసాదాలు తీసుకున్నారు. ఐక్యత భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలని కర్ణం కిషోర్ పిలుపునిచ్చారు. జిల్లా ప్రజలందరికీ ఆయురారోగ్యాలు సుఖశాంతులను అందించాలని ఆ గణనాధుని ఆకాంక్షించారు. పూజా కార్యక్రమం అనంతరం గణపయ్య దగ్గర ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో కలిసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బంధువులు భక్తులు పాల్గొన్నారు.

**ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గా బాపన్ పల్లి రవికుమార్ మాదిగ**



సత్యమేవ జయతే జహీరాబాద్ సెప్టెంబర్ 5 సంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గా కోహిర్ మండలం వెంకట్ పూర్ గ్రామానికి చెందిన బాపన్ పల్లి రవికుమార్‌లి ను నియమిస్తూ సంగారెడ్డి పట్టణంలో అంబేద్కర్ భవన్ లో జరిగిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి వి ఎస్ రాజు మాదిగ జిల్లా అధ్యక్షులు బుచ్చేంద్ర మాదిగ, రాష్ట్ర నాయకురాలు పెద్ద గీతా మాదిగ ఆధ్వర్యంలో బాధ్యతలు అప్పగిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్ మాదిగ మాట్లాడుతూ నాపై నమ్మకం తో జిల్లా ఉపాధ్యక్షులు గా ఎన్నుకున్నందుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ మరియు జిల్లా ఇంచార్జి జిల్లా నాయకులకు కోహిర్ మండల ఎమ్మార్పీఎస్ నాయకులకు కార్యకర్తలకు అండగా ఉన్న ప్రతి ఒక్కరికి సీనియర్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# ప్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్య ను అంగన్వాడి కేంద్రాల్లోనే నిర్వహించాలి

**పోటీ సెంటర్లను రద్దు చేయాలి..కొత్త దరఖాస్తులు తీసుకోవడం ఆపాలని రాష్ట్ర శాసనసభ స్పీకర్ క్యాంపు కార్యాలయం ముందు ధర్నా చేసిన అంగన్ వాడి టీచర్ లు అనంతరం మెమొరాండంలి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారు మాట్లాడుతూ తక్షణమే సీఎం తో మాట్లాడి చర్చిస్తా...**





సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా ... శుక్రవారం వికారాబాద్ రెవిన్యూ కార్యాలయం నుండి వికారాబాద్ఎమ్మెల్యే, రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, ధర్నా అనంతరం స్పీకర్ గారికి సమస్యలతో కూడిన మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా స్పీకర్ గారు మాట్లాడుతూ సీఎం తో మాట్లాడి పోటీ సెంటర్లు రాకుండా మీకే అప్పచెందుకు చూస్తాం అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి భారతి, సిఐటియూ జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రీ పై మరి పీఎం శ్రీ విద్యను అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించాలి. విద్య బోధన బాధ్యతను అంగన్వాడీ టీచర్లకు, హెల్పర్లకు ఇవ్వాలి. విద్యా వాలంటీర్లకు నియమించిన వేతనాన్ని వారికి అదనంగా చెల్లించాలి. ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రైవేటు స్కూల్స్ నడపడానికి అనుమతి ఇవ్వకూడదు. అదరపు పనులు రద్దు చేయాలి. ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి. జిల్లా వ్యాపిత పిలుపులో భాగంగా నేడు వికారాబాద్ఎమ్మెల్యే స్పీకర్ క్యాంపు కార్యాలయం ముందు ధర్నా చేసి మెమొరాండం ఇవ్వడం జరిగింది . ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని, పోటీ సెంటర్లు రద్దు చెయ్యాలి. అంగన్వాడి కేంద్రాలనుండి నడపాలని వారికిచే జీతాలు మాకు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వంనికి కోరుతున్నాం, అంగన్వాడి యూనియన్ ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు అందించే ఇంగ్లీష్ మీడియం విద్యకు వ్యతిరేకం కాదు. ప్రీ ప్రైమరీ పీఎం శ్రీ విద్య పై నా రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్ణయం సరైనది కాదు. ఇది ప్రభుత్వ విద్యను బలపెత్తం చేయకపోగా, ప్రభుత్వంలో భాగమైన అతి ముఖ్యమైన ఆరు సంవత్సరాల లోపు పిల్లల మానసిక, శరీరక ఎదుగుదలలో కీలక పాత్ర పోషిస్తున్న ఐసిడిఎస్ సమస్తను నిర్వీర్యం చేసేందుకు ఈ విధానం ఉంది. ఎందుకంటే ఆరు సంవత్సరాల లోపు పిల్లల కు కావాల్సింది. విద్య ఒకటే కాదు. విద్య కంటే కూడా పౌష్టికారం అత్యంత ముఖ్యమైనది ఎందుకంటే 70% శారీరక, 90% మెదడు మానసిక అభివృద్ధి వయసులోనే జరుగుతుంది. వయసును బట్టి కావలసిన క్యాలరీల శక్తి గల పౌష్టికాహారం అందించే లక్ష్యంతో 50 సంవత్సరాల క్రితం ఐసిడిఎస్ పుట్టింది. ఆరు సంవత్సరాల లోపు పిల్లల జీర్ణశక్తిని పరిగణలోకి తీసుకొని ఈ ఆహారాన్ని ఐసిడిఎస్ సప్లై చేస్తుంది. ఈ పౌష్టికారాన్ని నిర్లక్ష్యం చేస్తే ఆరు సంవత్సరాల లోపు పిల్లలలో శారీరక మానసిక ఎదుగుదల ఉండదు. ఎదుగుదల లేనప్పుడు ఇంగ్లీష్ మీడియం విద్యను నేర్చుకునే తెలివితేటలు కూడా పిల్లలకు రావు. పైగా శారీరక మానసిక అభివృద్ధి జరగకపోతే జీవితాంతం శారీరక మానసిక అంగవైకల్యంతో ఈ పిల్లలు బాధపడవలసి వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ చర్యలు తెలంగాణ భావితరాల అభివృద్ధికి ఆటగంగా మారుతుంది. అదే సందర్భంలో ఇంగ్లీష్ మీడియం విద్య అనేది ఇప్పుడు సమాజం యొక్క పరిస్థితులలో చాలా అవసరమని మేము భావిస్తున్నాము. అలా అని ఐసిడిఎస్ను నిర్వీర్యం చేయడం దీనికి పరిష్కారం కాదు. అలా చేస్తే ఒక డిపార్ట్మెంటు బలోపేతం కోసం, మరొక డిపార్టుమెంటును నాశనం చేయడమే అవుతుంది. ప్రభుత్వ విద్య బలపడాలంటే, ప్రైవేట్ విద్యను నిర్వీర్యం చేయాలిలి ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రైవేటు స్కూల్స్ నడపడానికి అనుమతి ఇవ్వకూడదు ప్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించాలి. శారీరక మానసిక ఎదుగుదల పర్యవేక్షణతో పాటు ప్రీ ప్రైమరీ పీఎం విద్యను అందించడానికి కావలసిన విద్య ఆరవతతో పాటు అపరమైన అనుభవం ఉన్న అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ కు ఉంది అయితే ఈ విద్యకు ఆటంకంగా ఉన్న ఐసిడిఎస్ను సంబంధంలేని బిఎల్ఓ తదితర అదనపు.పనులను వెంటనే రద్దు చేయాలి. విద్య మరియు ఐసిడిఎస్ శాఖలకు ప్రభుత్వం నిధులు పెంచి అన్ని మౌలిక వసతులు కల్పించాలి. ప్రభుత్వ, ప్రైవేటు, విద్య రెండు సమాననే విశ్వాసాన్ని ప్రజల్లో కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దుచేసి, ఐసిడిఎస్ మరియు ప్రభుత్వ విద్యను బలపరచాలి .50 సంవత్సరాల అనుభవమున్న ఐసిడిఎస్ సంస్థను కాపాడుకుందాం ప్రైవేట్ విద్యకు వ్యతిరేకంగా నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాటం చేయవలసిన బాధ్యత ఎంతైనా ఉందిఅదనపు బీఎల్ఓ డ్యూటీ చేసి రద్దు చేసి, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి ఐసిడిఎస్ను సమస్త ఘాతం చేయాలి ఐసిడిఎస్ను పక్కనపెట్టి ఇతర సంస్థకు ద్వారా ఆయా టీచర్లను నియమించడం వ్యతిరేకిస్తున్నాము రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైనది కాదు. ప్రీ ప్రైమరీ పి యం శ్రీవిద్య ను అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించాలి. విద్యా బోధన బాధ్యతను అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ ఇవ్వాలి. విద్యా వాలంటీర్లకు నిర్ణయించిన వేతనాన్ని అదనంగా అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్కు ఇవ్వాలి. ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రైవేట్ స్కూల్స్ నడపడానికి అనుమతి ఇవ్వకూడదు. ఐసిడిఎస్ను కు సంబంధంలేని బిఎల్ఓ తదితర అదనపు పనులను రద్దు చేయాలి. అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ కాలిపోస్టులను వెంటనే భర్తీ చేయాలి. ప్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్యను రద్దు చేయనిచో కొత్త దరఖాస్తులు వికారాబాద్ డి ఈ ఒ తీసుకోవడం ఆ పనిచో..%ా% ఎమ్మెల్యేల ఇండ్లు తో పాటు చలో కొడంగల్ సీఎం ఇల్లు ముట్టడి నిర్వహిస్తాం, ఈ సమస్య పరిహారం అయ్యేవరకు పోరాటము ఆపేదులేదని ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరిస్తున్నాము. ఈ అంగన్వాడి పోరాటానికి మద్దతుగా వచ్చిన సిఐటియూ జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్ కేవీపీస్ జిల్లా అధ్యక్షులు నవీన్ కుమార్, లక్ష్మణ్ అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకులు , భారతీ లక్ష్మి భారతి విజయలక్ష్మి నిర్మల కవిత యాదమ్మ సత్యమ్మ మంజుల, సుజాత ,యాదమ్మ సత్యమ్మ భారతీ మనోహర లక్ష్మి భాగ్యలక్ష్మి అండాలు తారాబాయి విజయబాయి లక్ష్మీబాయి జ్యోతి తదితరులు పాల్గొన్నారు..

# వికలాంగుల, వృద్ధుల, వితంతువుల, ఒంటరి మహిళల,పెన్షన్లు వెంటనే పెంచాలి...



**సిఎం రేవంత్ రెడ్డి వికలాంగులకు,చేయూత పెన్షన్ దారులకు ఇచ్చిన హామీనీ నెరవేర్చాలి.. ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, గట్టగల్ల ప్రశాంత్ మాదిగ. పి. ఆనంద్ మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు..**

సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..శుక్రవారం ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి, వికలాంగుల హక్కుల పోరాట సమితి,వికారాబాద్ జిల్లా సమావేశం జిల్లా కేంద్రంలోనీ క్లబ్ ఫంక్షన్ హాల్ లో ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశనికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి వికారాబాద్ జిల్లా ఇంచార్జి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ, పాల్గొన్నారు..

అనంతరం జిల్లా ఇంచార్జి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ,ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు పి ఆనంద్ మాదిగ,ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ, మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఎలక్షన్ టైమ్ లో ఇచ్చిన హామీ వికలాంగులకు 6వేలు, వృద్ధులకు, వితంతువులకు, చేయూత పెన్షన్ దారులకు 4వేలు పెన్షన్ వెంటనే పెంచాలనీ డిమాండ్ చేశారు..

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20నెలలు గడిచిన పెన్షన్ హామీ ఇంకా నెరవేర్చులేదన్నారు... సీఎం రేవంత్ రెడ్డి వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల పెన్షన్ పెంచడంలో నిర్లక్ష్యం వాయిస్తే భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికల్లో బారి మూల్యం చెల్లించుకోవలసి వస్తుంది అని అన్నారు...

కాంగ్రెస్ పార్టీ పెన్షన్లు పెంపు పై నిర్లక్ష్యం వాయిస్తే భవిష్యత్తులో బారి ఉద్యమాలకు పిలుపునిస్థమనీ ఎమ్మార్పీఎస్ ప్రభుత్వన్ని హెచ్చరించారు..

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రకాష్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా ఉప అధ్యక్షుడు జింగుర్తి నర్సింలు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాష్ మాదిగ, జిల్లా కార్యదర్శి డప్పు మహేందర్ మాదిగ, పరిగి నియోజకవర్గం ఇంచార్జి గుట్టకింది రవి కుమార్ మాదిగ, వి ఎచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బంటు వెంకటయ్య,ఎం ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ శివాజీ మాదిగ, జిల్లా మహిళా నాయకులరాలు పుష్పరాణి మాదిగ, సునీత, వికారాబాద్ మండల ఇంచార్జి చిడిగిద్ద కిష్టన్న మాదిగ,కో ఇంచార్జి శ్రీనివాస్ మాదిగ,చేయుత పెన్షన్ దారుల జిల్లా ఉప అధ్యక్షురాలు సుశీల, వికారాబాద్ మండల మహిళా ఇంచార్జి పద్మమ్మ, ఎమ్మార్పీఎస్ పెద్దేముల్ మండల అధ్యక్షుడు ఉమ శంకర్ మాదిగ,కోటపల్లి మండల ఇంచార్జి భరత్ మాదిగ, బంటారం మండల అధ్యక్షుడు శ్రీశైలం మాదిగ, యాలాల్ మండల అధ్యక్షుడు సూర్య ప్రకాష్ మాదిగ, పూడూరు మండల అధ్యక్షుడు యేసు మాదిగ, సీనియర్ నాయకుడు లాజర్ మాదిగ, అనంతయ్య మాదిగ, రత్నం మాదిగ, రాజేందర్, ఒంటరి మహిళలు మణెమ్మ, సావిత్ర, నిర్మల, అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే

శుక్రవారం 05 సెప్టెంబర్ 2025

### ములుగు జిల్లా యువతీ యువకులకు శుభవార్త బి ఆర్ ఎస్ నియోజకవర్గ జిల్లా భూక్య జంపన్న గారి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా.



సత్యమేవ జయతే – ములుగు ములుగు : తేది: 08/09/2025 నాడు అనగా సోమవారం రోజున ఏటూరునాగారం మండల కేంద్రంలో సుమారు 20 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుంది ఉపాధి లేక, ఉద్యోగ అవకాశాలు లేక నేటి యువతి యువకులు అనేక సమస్యల తో బాధపడుతున్నారు ఈ ప్రభావం రాబోయే తరం మీద పడకుండా ఉండాలంటే నేటి యువత ఇలాంటి సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు చేసుకొని మీ కుటుంబానికి అండగా నిలబడగలరని భూక్య జంపన్న అన్నారు.

– ముఖ్య అతిథిగా బి ఆర్ ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారు వస్తున్నారు.

ప్లేస్మెంట్ హన్మకొండ మరియు హైదరాబాద్ యందు కల్పించబడును.

స్థలము ఏటూరునాగారం మండల కేంద్రం యందు వై జంక్షన్ సమీపంలో ఉన్న బిఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరుగుతుంది.

సమయం ఉదయం 9గంటలనుండి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించ బడును.

ఇలాంటి అవకాశాలు యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోగలరని బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న గారు కోరారు.

### రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి..

### - రైతులకు తక్షణమే యూరియాను అందించాలి..

### - మహబూబాబాద్ వివేకానంద సెంటర్లో రైతులతో కలిసి ధర్నా

### లి డిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్



సత్యమేవ జయతే – మహబూబాబాద్ మహబూబాబాద్ : రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి నశించాలని, రైతులకు తక్షణమే యూరియా అందించాలని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రైతులతో కలిసి డిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ ధర్నా నిర్వహించారు...ఈ సందర్భంగా డాక్టర్ వివేక్ మాట్లాడుతూ గత నెల నుండి రైతులు యూరియా కోసం అవస్థలు పడుతుంటే కేంద్ర ప్రభుత్వం కనీసం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తుందని,యూరియా అందించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అని తెలిపారు....యూరియా అందించకుండా రాష్ట్ర ప్రభుత్వంపై బీజేపీ విమర్శలు చేయడం చాలా హాస్యాస్పదంగా ఉందని అన్నారు... యూరియా సెంటర్లో బ్లాక్ లో అమ్ముకుంటున్నారని, నకిలీ రసీదుల పేరుతో అనుకుంటున్నారని, తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు..... యూరియా సెంటర్ లపై వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యం సైతం ఉందని వారి ప్రోత్బలంతో బ్లాక్ మార్కెట్ దందా నడుస్తుందని అన్నారు... రైతుల జీవితాలతో చెలగాటం ఆడితే సహించేది లేదని, ఇలానే కొనసాగిస్తే బిజెపి రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు...ఈ కార్యక్రమం ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్,కార్యదర్శి వాసు నాయక్, డిఎస్ఎఫ్ఐ జాతీయ సహాయ కార్యదర్శి శాంతికుమార్, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు బుర్ర వీరభద్రం, కెలోత్ సాయికుమార్,కోశాధికారి గుగులోతు సూర్య ప్రకాష్,కోర్ కమిటీ సభ్యులు ఎర్ర దిలీప్, దేవేందర్, సీహెచ్ రామ్ చరణ్,శివ వర్మ, డిఎస్ఎఫ్ఐ టీమ్ పాల్గొన్నారు.

### మహిళా రైతుల యూరియా తిప్పలు..

### ఇదిగో జర చూడండి సీఎం గారు..



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : తెలంగాణ రైతాంగం పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నిప్పులు చెరిగారు. యూరియా కోసం మహిళా రైతులు పడుతున్న తిప్పలపై ఆమె తీవ్రంగా స్పందించారు. కనిపిస్తుందా.. వినిపిస్తుందా.. గౌరవ ముఖ్యమంత్రి గారూ.. మీ పాలనలో అందరీలాగే మహిళ రైతులకు కూడా ఇబ్బందులేనా..? ఇదిగో జర చూడండి అని యూరియా కోసం మహిళలు పడుతున్న ఇబ్బందులను రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు సబితా ఇంద్రారెడ్డి. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం వద్ద యూరియా కోసం జుట్లు పట్టుకొని కొట్టుకున్న మహిళలు. వారి గొడవకు కారణం మీరు మీ ప్రభుత్వం కాదా? ఒక్క యూరియా బస్తా కోసం నిద్రాహారాలు మాని పడిగాపులు కాస్తున్న మహిళ రైతుల ఆవేదన మీకు కనిపిస్తాలేదా అని రేవంత్‌ను సబిత నిలదీశారు.వరంగల్ జిల్లా ఖానాపురం మండలం బుధరావుపేట గ్రామంలోని సొసైటీ గోడౌన్ వద్ద యూరియా కోసం రాత్రినుండే చెప్పులు లైన్లో పెట్టి, గోడౌన్ దగ్గర నిద్రిస్తున్న మహిళల గోస మీకు పట్టదా? సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండల కేంద్రంలో యూరియా కోసం ఉదయం నుండి లైన్లో నిలబడి స్పృహ తప్పి పడిపోయిన మహిళా రైతు గురుంచి మీకు తెలుసా..? యాదాద్రి జిల్లా అడ్డగూడురులో హృదయ విదారక దృశ్యాలు%ొ% ఇవి మనసు ఉన్న ప్రతి ఒక్కరినీ కదిలిస్తాయి.. నిద్ర పోతున్న ఈ ప్రభుత్వానికి కనీస కనికరం లేకపాయే. ఆకలికి ఏడుస్తున్న తన చంటి బిడ్డకు పాలు ఇస్తూ యూరియా కోసం క్యూలైన్‌లో వేచి ఉన్న తల్లి. తన ముగ్గురు పిల్లలతో క్యూలైన్‌లో ఉన్న మరో తల్లి రేవంత్ రెడ్డికి కనిపించడం లేదా అని సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు.మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో యూరియా కోసం వ్యవసాయ కేంద్రం గేట్, గోడలు దూకి పరుగులు తీసిన మహిళా రైతులు.. వారి కష్టం తీర్చే తీరిక మీకు లేదా? సినిమాలో కూడా కనిపించని స్కిట్లు.. నేడు రేవంత్ రెడ్డి పాలనలో%ొ% ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తానన్న మాటలు దేవుడెరుగు%ొ% ఒక్క యూరియా బస్తా అయిన ఇవ్వండి సారు. బిందెడు నీటి కోసం మహిళలు కష్టాలు పడుతూ, అవమానాలు ఎదుర్కొనటం చూసి నాడు చలించి మిషన్ భగీరథతో ఇంటింటికి తాగునీరు అందించి, ఆడబిడ్డల గౌరవం పెంచిన కేసీఆర్ పాలన ఎక్కడ.. రాత్రి పగలు అనక యూరియా బస్తాల కోసం మహిళలు పడిగాపులు కాస్తున్న నేటి మీ పాలనా. ఇదేనా మీ ప్రజా పాలన?ఎప్పటికి క్షమించదు మహిళ లోకం అని సబితా ఇంద్రారెడ్డి తేల్చిచెఊప్పారు.

## ఎన్హెచ్పిఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన. నడిగడ్డ హక్కుల పోరాట సమితి నెట్టెంపాడు



### ఆధ్వర్యంలో జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ కు ఘన సన్మానం...

సత్యమేవ జయతే – జోగులాంబ గద్వాల్

జోగులాంబ గద్వాల: ధరూరు మండలంలోని నెట్టెంపాడు గ్రామానికి చెందిన నడిగడ్డ హక్కుల పోరాట సమితి గ్రామ ముఖ్య నాయకులు గద్వాల పట్టణం నందు నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.సమితి ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి గణేష్ లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నెట్టెంపాడు గ్రామ కమిటీ నాయకులను జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, గౌరవ అధ్యక్షుడు ఎల్లప్ప,గ్రామ అధ్యక్షుడు గుడిసె శివన్న, ఉపాధ్యక్షులు మహాలింగప్ప,ప్యాట్ల రాములు, మాబన్న కోశాధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నా- మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డా||ఏ.చంద్రశేఖర్ గారు





సత్యమేవ జయతే – జహీరాబాద్ జహీరాబాద్ : ఉపాధ్యాయ దినోత్సవము పురస్కరించుకుని మాజీ మంత్రివర్యులు డా||ఏ.చంద్రశేఖర్ గారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.. అందులో వివిధ ఉపాధ్యాయ సంఘాలకు సంబంధించిన సుమారు 100 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని డా||ఏ.చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల పట్ల గౌరవాన్ని చాటి చెప్పారు. సమాజంలో ఉపాధ్యాయులు ఎనలేని కృషి దాగి ఉందని కొనియాడారు. ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలు, వారు దేశానికి పట్టుకొమ్మలు లాంటివారని వారు అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లో ఉందని ఉపాధ్యాయులు తమ వృత్తి పట్ల అంకిత భావంతో ఉండాలని వారు సూచించారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కండేం.నర్సింలు గారు, మండల అధ్యక్షులు మాక్సూద్ అహ్మద్ గారు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్షద్ అలీ గారు, కాంగ్రెస్ నాయకులు మరియు వివిధ సంఘాల ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

## ఏ దేశంలోనైనా అభివృద్ధికి విద్య మూలస్తంభం : ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు



సత్యమేవ జయతే – మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ : ఏ దేశంలోనైనా అభివృద్ధికి విద్య మూలస్తంభం, దేశ పురోగతిని నడిపించే పౌరులను రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు అన్నారు. మహబూబ్ నగర్ నగరంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా పోటీ పడటానికి అవసరమైన నైపుణ్యాలు మరియు జ్ఞానంతో వ్యక్తులను శక్తివంతం చేయడానికి ఉపాధ్యాయుడు కీలక పాత్ర పోషిస్తారు అని ఆయన చెప్పారు. విద్యార్థులను మార్గదర్శకత్వం చేయడం, వారి సామర్థ్యాన్ని గుర్తించడం, వారిపై నమ్మకం ఉంచడం, వారికి అవగాహన కల్పించడం, వారిని ప్రోత్సహించడం, వారికి బోధించడం మరియు తద్వారా రేపటి నాయకులను రూపొందించడం ద్వారా దేశ భవిష్యత్తును ఉపాధ్యాయులు రూపొందిస్తారని ఆయన చెప్పారు. సమాజంలో గురువు ప్రాముఖ్యతను ఒకే ఒక కోట్‌లో సంగ్రహించవచ్చు: "మంచి గురువు కొవ్వొత్తి లాంటివాడు, అది ఇతరులకు మార్గాన్ని వెలిగించడానికి తనను తాను వినియోగించుకుంటుంది" అని చెప్పారు.

పాఠశాలలు మరియు విశ్వవిద్యాలయాలలో ఉపాధ్యాయులు అందించే విద్య మరియు మార్గదర్శకత్వం విద్యార్థులను వైద్యులుగా, న్యాయవాదులుగా, చార్టర్డ్ అకౌంటెంట్లు మరియు ఇంజనీర్లుగా, రాజకీయ నాయకులుగా వివిధ కెరీర్ మార్గాల్లో రాణించడానికి వీలు కల్పిస్తుందన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులను ఆయన ఘనంగా సన్మానించారు.

అంతకుముందు మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.టి పిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్, వాగ్దేవి జూనియర్ కళాశాల డైరెక్టర్ వెంకట్ రెడ్డి, పిఆర్టీయు జిల్లా అధ్యక్షులు శ్యాం బాబు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా పాషా, అంజద్, రాషెద్ ఖాన్, సిఎంఓ సుధాకర్ రెడ్డి, ఎఎంఓ దుంకుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్రేన్ నం.4 వద్దే ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం

సత్యమేవ జయతే – హైదరాబాద్

హైదరాబాద్ : ఖైరతాబాద్‌లో నవరాత్రుళ్లు పూజలందుకున్న శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతి నిమజ్జన ఘట్టంలో ప్రధానమైన శోభాయాత్ర శోభాయామనంగా ప్రారంభం కానున్నది. మహాగణపతి 71 సంవత్సరాల ప్రస్తానంలో ఈ ఏడాది 69 అడుగుల మట్టి విగ్రహాన్ని ప్రతిష్టించారు. భారీ విగ్రహాన్ని తరలించేందుకు ఆనావాయితీగా ఈ ఏడాది కూడా భారీ ట్రాలీ రథసారథిగా నిలుస్తుంది. దశాబ్దాలుగా మహాగణపణి శోభాయాత్రకు ఉచితంగా వాహనాన్ని అందిస్తున్న ఎస్టీసీ ట్రాన్స్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ ఏడాది కూడా తన సేవలను కొనసాగిస్తున్నది. 75 అడుగుల పొడవు, 12 అడుగుల వెడల్పుతో 100 టన్నులు మోసే సామర్థ్యం ఉన్న 26 చక్రాల ట్రాలీపై 50 టన్నుల బరువున్న మహాగణపతి నిమజ్జనానికి తరలిస్తున్నారు. ఈ భారీ వాహనానికి రథసారధిగా సూర్యపేట జిల్లా ముకుందాదేవులపల్లికి చెందిన మందాడి వెంకట్ రెడ్డి వ్యవహరిస్తున్నారు.



– శోభాయాత్ర సాగుతుందిలా%ొ.

%శుక్రవారం సీఎం దర్శనం నేపథ్యంలో ఏర్పాట్లలో కొంత ఆలస్యం జరిగినా సమాయానికి శోభాయాత్ర, నిమజ్జనం పూర్తవుతుందని ఉత్సవ కమిటీ తెలిపింది. కాగా, రాత్రి 12గంటలకు కలశ పూజ, ప్రతిమ ఉద్వాసన, మహాగణపతిని రవిక్రేన్స్ సాయంతో ట్రాలీపై ఉంచి వెల్డింగ్ నిర్వహించి, అలంకరణ పూర్తి చేస్తారు. 400 మంది పోలీసుల పహారాలో ఉదయం 6.30గంటలకు గణపతి ప్రాంగణం నుంచి శోభాయాత్ర ప్రారంభమై రాజ్‌దూత్ చౌరస్తా, బీఎస్ఎన్ఎల్ భవన్, పాత సచివాలయం గేటు, తెలుగుతల్లి ఫ్లై ఓవర్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి నిమజ్జన ఘాట్‌కు 11గంటల వరకు చేరుకుంటుంది. ఆనవాయితీగా ఈ ఏడాది కూడా క్రేన్ నం.4 వద్దే నిమజ్జనం చేస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

## శ్రీశైలం జలాశయానికి తగ్గుతున్న వరద..

## రెండు గేట్లు మూసివేత



సత్యమేవ జయతే - శ్రీశైలం శ్రీశైలం : వర్షాలు తగ్గుముఖం పట్టడంతో శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం క్రమంగా తగ్గుతుంది. జూరాల , సుంకేశుల ప్రాజెక్టుల నుంచి వరద తగ్గడంతో శ్రీశైలం ప్రాజెక్టు రెండు గేట్లను మూసివేశారు. ప్రస్తుతం ఒక గేటు ద్వారా నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. ఈ జలాశయానికి 1,35,511 క్యూసెక్కులు ఇన్ ఫ్లో వస్తుండగా 1,23,897 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు.

పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 30 వేల క్యూసెక్కులు , ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు , కూడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 31,012 క్యూసెక్కుల నీటిని, ఒక స్పిల్‌వే గేటును 10 అడుగులు ఎత్తి 27,570 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులకు గాను ప్రస్తుతం 883.90 అడుగుల వరకు నీరు ఉంది. ప్రస్తుత నీటి నిల్వ 209.15 టీఎంసీలకు ప్రస్తుతం 215.80 టీఎంసీల నీరు నిల్వ ఉందని సంబంధిత అధికారులు వెల్లడించారు.

## గణేశ్ నిమజ్జనం.. రేపు బషీర్‌బాగ్,

## నారాయణగూడ ఫ్లై ఓవర్లు మూసివేత




సత్యమేవ జయతే - హిమాయత్‌నగర్‌హిమాయత్‌నగర్ : నగరంలో నవరాత్రులు పూజలందుకున్న వినాయకులు నిమజ్జనానికి సిద్ధమయ్యారు. రేపు (శనివారం) జరిగే గణనాథుల శోభాయాత్రను వీక్షించేందుకు వేలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో నారాయణగూడ పోలీసులు భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. గణేష్ శోభయాత్ర వెళ్లే ఈ మార్గం కీలక ప్రాంతం కావడంతో పోలీసులు ప్రత్యేకంగా నిఘా పెట్టారు.

ట్యాంక్‌బండ్‌కు సమీపంలోని లిబర్టీ, బషీర్‌బాగ్, హైదర్‌గూడ, హిమాయత్‌నగర్, నారాయణగూడ తదితర ప్రాంతాల ప్రధాన రోడ్లపై భద్రతను కట్టు దిట్టం చేశారు. ఈ పీఎస్ పరిధిలోని సిబ్బందితో పాటు వివిధ జిల్లాల నుంచి వచ్చిన అదనపు సిబ్బందితో కలిసి 140 మంది పోలీసుల నిఘా అడుగడుగున ఏర్పాటు చేసి, పికెట్లు, 12పుషింగ్ పార్టీలు, సమస్యాత్మక మైన ప్రాంతాలు, ప్రధాన రోడ్లు, కూడళ్ల వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలతో నిమజ్జనోత్సవ ఘట్టాలను పోలీసు అధికారులు పర్యవేక్షణ చేస్తారు. బషీర్‌బాగ్, నారాయణగూడ ఫ్లై ఓవర్‌లను బారీకేడ్లతో మూసివేయనున్నట్లు ఇన్‌స్పెక్టర్ యు.చంద్రశేఖర్ తెలిపారు. ద్విచక్ర, ఇతర వాహనాలను హిమాయత్ నగర్ వై జంక్షన్ వరకే అనుమతి ఉంటుందని, గణేష్‌లు ఉన్న వాహనాలను మాత్రమే ట్యాంక్‌బండ్‌పైకి అనుమతిస్తామని తెలిపారు. భక్తులు పోలీసులకు సహకారం అందించాలని సూచించారు.

## భారీ వర్షాలతో కొట్టుకపోయిన కల్వర్టు

## తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతులు..





సత్యమేవ జయతే మోమిన్ పేటబీ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధిలోని ఎన్కతల గ్రామ విరాట్ హనుమాన్ జదిగల వాగు పూర్తిగా కొట్టుకపోవడంతోహోరైతులు, గంగారం వెళ్లే బాటసారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ శివారులో జదిగల వాగు వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా కొట్టుకపోవడంతోహోఎన్కతల గ్రామానికి చెందిన 60 మంది రైతులు, గంగారం వెళ్లే బాట సారులకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు పేర్కొన్నారు. కల్వర్టు మీదుగా 60 మంది రైతులు తమ పంట పొలాల్లో కూరగాయ పంటలు, వరి, పత్తి, ఇతర పంటలతో సాగు చేస్తున్నడంతో రాకపోకలతో తీవ్ర ఇబ్బందిగా మారింది భారీ వర్షాలతో పంటలు నష్టపోయిన రైతుల పొలాలను సందర్శించిన అధికారులు కల్వర్టు వైపు కన్నెత్తి చూడకపోవడం విచారకరమన్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులు స్పందించి కల్వర్టు నిర్మాణానికి నిధులు విడుదల చేసి రైతుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రతినిత్యం పొలాలకు వెళ్లే రైతులందరికీ చాలా ఇబ్బందికరంగా మారింది కల్వర్టు నిర్మాణం వెంటనే జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కల్వర్టు రోడ్డులో వ్యవసాయ రైతులే కాకుండా గ్రామానికి వెళ్లే వాహనదారులు బాటసారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కలవట్టు నిర్మాణం లేదా తాత్కాలికంగా రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నాలనిహోకల్వర్టు నిర్మాణ పనులు త్వరలో పూర్తయ్యేల చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు, గ్రామస్తులు కోరుతున్నారు.

# కేరళలో ఘనంగా ఓనం వేడుకలు.. ప్రత్యేకతలు ఇవే..



సత్యమేవ జయతే - కేరళ

కేరళ : కేరళ రాష్ట్రంలో అతిపెద్ద పండుగ ఓనం. ఈ పండుగ మలయాళీలకు అత్యంత ప్రీతిపాత్రమైనది. ఆగస్టు-సెప్టెంబర్ నెలలో వచ్చే ఈ పండుగను పది రోజుల పాటు అత్యంత వైభవంగా జరుపుకుంటుంటారు. ఈ ఏడాది కూడా కేరళ వాసులు ఓనం వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నారు. గత నెల 26న ప్రారంభమైన ఈ ఓనం వేడుకలు నేటితో (సెప్టెంబర్ 5) ముగియనున్నాయి. చివరి రోజు మలయాళీలు ఈ వేడుకలను అత్యంత ఘనంగా జరుపుకుంటున్నారు. మహిళలు కసావు స్టైల్ చీరకట్టులో మెరిసిపోయారు. బంధువులు, ఫ్రెండ్స్‌తో కలిసి ఓనసద్యా విందు ఆరగించారు. ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి.

- కేరళ సంస్కృతికి ప్రతీక ఓనం..

తెలంగాణలో బతుకమ్మ, బోనాలు, ఆంధ్రప్రదేశ్‌లో సంక్రాంతి, తమిళనాట దీపావళి ఎంత ప్రసిద్ధో.. ఓనం కూడా కేరళ సంస్కృతికి ప్రతీక . కేరళ సంస్కృతి సంప్రదాయాలకు, సొంత గ్రామాలపై మమకారానికి, వ్యవసాయనికి ముడిపడిన పండుగే ఓనం. ఒక్కమాటలో చెప్పాలంటే ఇది కేరళలోని వ్యవసాయ పండుగ. ఆగస్టు-సెప్టెంబర్ నెలలో వచ్చే ఈ పండుగను పది రోజుల పాటు అత్యంత వైభవంగా జరుపుకుంటుంటారు. ఇక ఈ పండుగను కేరళ ప్రజలే కాకుండా.. తమిళనాడు, కర్ణాటక సహా పలు రాష్ట్రాల ప్రజలు కుడా ఏటా ఎంతో ఘనంగా జరుపుకుంటుంటారు.

- ప్రత్యేకతలు..

ఈ పండుగ సందర్భంగా కేరళ రాష్ట్రంలో ఎక్కడ చూసినా.. ఏనుగుల స్వారీలు, తెల్లటి దుస్తుల్లో మగువలు, రకరకాల పూలతో సుందరంగా చేసిన అలంకరణలు అందరినీ ఎంతగానో ఆకట్టుకుంటుంటాయి. ముఖ్యంగా ఆడపిల్లలు రకరకాల పువ్వులను సేకరించి వాటితో ఇంటి ముందు అందమైన ముగ్గు వేసి ఆ మధ్యలో దీపం వెలిగిస్తారు. దీన్ని మలయాళంలో పూక్కలం అంటారు. ఓనం సందర్భంగా కేరళలో రంగవల్లులపై పోటీలు కూడా నిర్వహిస్తుంటారు.

- ఓన సద్యం..

ఇక ఈ పండుగ రోజున మలయాళీలు నిర్వహించే ఓనసద్యా అనే విందు చాలా ముఖ్యమైనది. ఈ విందులో సాధారణంగా అరటి ఆకులపై పలు రకాల ఆహార పదార్థాలు వడ్డిస్తారు. సంప్రదాయ ఊరగాయలు, అప్పడాలు, పాయసం, పప్పు, అన్నంతోపాటు రకరకాల పిండివంటలను చేసుకుని కుటుంబమంతా కలిసి ఆరగిస్తారు.

- కసావు స్టైల్ చీర కట్టు..

ఈ పండుగలో పూజలు, ముగ్గులు, పిండి వంటలే కాదు.. సంప్రదాయబద్ధమైన కట్టూబొట్టుకూ ఎంతో ప్రాధాన్యత ఉంది. ముఖ్యంగా కసావు స్టైల్ చీరకట్టుకు ఈ పండుగలో ఎంతో ప్రత్యేకత ఉంది. బంగారు వర్ణంతో మెరిసిపోయే ఈ చీరకు రంగురంగుల డిజైనర్ బ్లౌజుల్ని జతచేసి బుట్టబొమ్మల్లా మెరిసిపోతుంటారు కేరళ కుట్టీలు. అంతా ఓచోట చేరి ఊయలలు ఊగుతూ, సంప్రదాయ పాటలకు నృత్యాలు చేస్తూ సందడిగా గడుపుతారు.

# రేవంతన్న కానుక








/హైదరాబాద్: దసరాపండుగ కు ఆడబిడ్డల కళ్లల్లో ఆనందం నింపేందుకు 'రేవంతన్న బతుకమ్మ కానుక'గా మహిళలకు చీ రలనుపంపిణీ చేయడం సంతోషకరమని కాం గ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగం శుక్రవారం ఎక్స్ వేదికగా వెల్లడించింది. ఇందిరా మహిళా శక్తి చీరలు గౌరవం, సంతోషం, స్వాభిమానానికి ప్రతీక అని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వి భాగం ఎక్స్ వేదికగా పేర్కొంది. ప్రతి మహిళకు రెండు నాణ్యమైన చీరలు, ఒక్కొక్కటి రూ. 800 విలువతో కూడుకున్నవని తెలిపింది. సెప్టెంబర్ 22వ తేదీ నుంచి 30వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తం గా 65 లక్షల చీరలను పంపిణీ చేయనున్నట్టు ఎ క్స్‌లో పేర్కొంది. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఆడబిడ్డల బతుకమ్మ వేడుకలకు కొత్త వె లుగు. 6వేల మంది చేనేత కార్మికులకు ఉపాధి కల్పిస్తూ చేనేత రంగాన్ని ప్రజా ప్రభుత్వం కాపా డుతోందని తెలిపింది. ఒకవైపు పండుగ ఆనం దం, మరోవైపు చేనేతకు ఊపిరి, ఇదే కాంగ్రెస్ ప్ర జా సర్కార్ ప్రత్యేకత అని ఎక్స్‌లో తెలంగాణ కాంగ్రెస్ బతుకమ్మ చీరల ఫొటోలను కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగం షేర్ చేసింది.

# ఉపపోరు ఖాయం

హైదరాబాద్ : భారతదేశంలోనే నంబర్ వన్ రాష్ట్రాన్ని బం గారు పళ్లెంలో పెట్టి కాంగ్రెస్ చేతిలో పెట్టామని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలోనూ, గతంలో ఉన్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడంలోనూ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. దీనికి బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తమకు పరిపాలన చేతకావడం లేదని, అన్ని కార్యక్రమాలను అమలు చేయలేమని సిఎం నేరుగా చెప్పాలని అన్నారు. ఎర్రవల్లిలోని కెసిఆర్ నివాసంలో బాన్సువాడ ని యోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నేతలు, వందలాది కార్యకర్తలు కెటిఆర్ సమక్షంలో బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు.

బిఆర్‌ఎస్‌లో చేరిన వారిలో ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు యలమంచిలి శ్రీనివాస్, మాజీ ఎంపిపి కోటగిరి వల్లేపల్లి శ్రీనివాస్, మాజీ జెడ్‌పిటిసి బాన్సువాడ నార్ల రత్నకుమార్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బొట్టె గజేందర్, మాజీ సర్పంచులు పద్మ మొగులయ్య, బంజా గంగారాం, కురలేపు నగేష్, మాజీ కో-ఆప్షన్ హకీమ్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు సురేష్ రెడ్డి, నామ నాగేశ్వర్‌రావు, మాజీ ఎంఎల్‌ఎలు బాజిరెడ్డి గోవర్ధన్, హన్మంత్ షిండే, జాజుల సురేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కేవలం 21 నెలల్లోనే ప్రజల నుంచి సంపూర్ణ వ్యతిరేకతను మూటగట్టుకుందని విమర్శించారు. హామీల వైఫల్యం, నమ్మకద్రోహం ఒక కారణం అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటల తీరు, వ్యవహార శైలి మరో ప్రధాన కారణమని పేర్కొన్నారు. సిఎం రేవంత్ రెడ్డి పరిపాలనపై దృష్టి పెట్టకుండా ప్రతిక్షణం కెసిఆర్ పేరు తలుచుకుంటూ అడ్డగోలు మాటలు మాట్లాడుతున్నారని ఆరోపించారు.

బాన్సువాడలో పోచారం ఓడిపోవడం ఖాయం

తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఫిరాయింపులపై సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని, త్వరలో రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావడం ఖాయమని కెటిఆర్ అన్నారు. స్పీకర్ లేదా ఫిరాయింపుదారులు ఎన్ని ప్రయత్నాలు చేసినా రాబోయే ఆరు నెలల కాలంలో ఉప ఎన్నికలు వస్తాయని ఆయన అన్నారు. ఈ ఎన్నికల్లో బాన్సువాడలో పోచారం శ్రీనివాస్ రెడ్డి ఓడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. గడువులోగా స్పీకర్ నిర్ణయం తీసుకోకపోతే మరోసారి సుప్రీంకోర్టుకు వెళ్తామని హెచ్చరించారు. పోచారం ఎంఎల్ఎ పదవి పోయే వరకు న్యాయపోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సుదీర్ఘ రాజకీయ జీవితం తర్వాత పోచారం శ్రీనివాస్ రెడ్డి ఏ పార్టీలో ఉన్నాడో చెప్పుకోలేని దయనీయమైన స్థితిలో ఉన్నారని, కానీ బిఆర్‌ఎస్‌లో ఉన్న ప్రతి కార్యకర్త గర్వంగా తెలంగాణ తెచ్చిన పార్టీలో ఉన్నామని చెప్పుకోవచ్చని అన్నారు.

ఈ ప్రభుత్వం నెలకు రూ. 20 వేల కోట్ల అప్పు చేస్తోంది ప్రభుత్వాన్ని నడపడం చేతగాక, గత ప్రభుత్వం అప్పులు చేసిందని కాంగ్రెస్ అబద్ధాలు చెబుతోందని కెటిఆర్ మండిపడ్డారు. గత ప్రభుత్వం కేవలం రూ. 2.80 లక్షల కోట్ల అప్పు మాత్రమే చేసిందని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిందని తెలిపారు. అయితే, ఈ 21 నెలల కాలంలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ. 2.20 లక్షల కోట్ల పైగా అప్పులు చేసిందని, ఆ అప్పుతో ఏ ఒక్క సంక్షేమ పథకం లేదా అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదని విమర్శించారు. గత ప్రభుత్వం సంవత్సరానికి రూ. 20 వేల కోట్ల అప్పు చేస్తే, ఈ ప్రభుత్వం నెలకు రూ. 20 వేల కోట్ల అప్పు చేస్తోందని ఆరోపించారు. యూరియా సంక్షోభంపై రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అనుమానాలకు దారితీస్తోందని కెటిఆర్ అన్నారు. పంటల కొనుగోళ్లకు, ఆ తర్వాత వాటికి ఇవ్వాల్సిన బోనస్‌ను ఎగగొట్టాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే యూరియా సరఫరా చేయడం లేదని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. వ్యవసాయ రంగం, రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంత దుర్మార్గమైన ఆలోచన ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

## ముంబైకి హై అలర్ట్

అంగరంగ వైభవంగా గణేశ్ నిమజ్జన ఉత్సవంకోసం ముంబై మహానగరం సన్నద్ధమవుతున్న వేళ.. డజన్ల కొద్దీ బాంబు పేలుళ్లు జరుగుతాయని బెదిరింపు సందేశం రావడంతో నగరం ఉలిక్కిపడింది. పోలీసులు, రాష్ట్రప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. 34 కార్లలో మానవబాంబులను విధ్వంసం సృష్టించేందుకు సిద్ధం చేశామని, అది మొత్తం నగరాన్ని అల్లకల్లోలం చేస్తుందని ఆ బెదిరింపు సందేశంలో పేర్కొన్నారు. ముంబై ట్రాఫిక్ పోలీసు కంట్రోల్ రూమ్ లోని వాట్సాప్ హెల్ప్ లైన్ కు బెదిరింపు మెస్సేజ్ వచ్చింది. శనివారం నాడు అనంత చతుర్దశి. వినాయక చవితి నాటి నుంచి పూజలందుకున్న గణేశ్ ప్రతిమల నిమజ్జన కార్యక్రమం కోసం పోలీసు యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేస్తున్న వేళ ఈ సందేశంతో కలకలం చెలరేగింది. లష్కర్ -ఏ- జిహాదీ గా పరిచయం చేసుకున్న వ్యక్తిఈ సందేశంలో 14 మంది పాకిస్తానీ టెర్రరిస్ట్ లు భారతదేశంలో ప్రవేశించారని, 400 కిలోల ఆర్డీఎక్స్ ను వినియోగించి మహా నగరంలో పేలుళ్లు జరుపుతామని, అది కోటి మందిని చంపగలదని ఆ బెదిరింపు లేఖలో పేర్కొన్నారు.బెదిరింపు లేఖలో అలర్ట్ అయిన ముంబై పోలీసులు, భద్రతా బలగాలను మోహరించడంతో పాటు, అడుగడుగునా తనిఖీలు చేస్తున్నారు. ఈ బెదిరింపును అన్ని కోణాల నుంచి దర్యాప్తు చేస్తూ, టెర్రరిస్ట్ నిరోధక




దళానికి సమాచారం ఇచ్చారు. అనుమానాస్పదంగా ఎవరు కన్పించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని , పుకార్లను నమ్మవద్దని పౌరులకు హెచ్చరికలు జారీ చేశారు. ముంబై నగరంలో అడుగడుగునా తనిఖీలు చేస్తున్నారు. పార్కింగ్ స్థలాల నుంచి బేస్ మెంట్ ల వరకూ తనిఖీ చేస్తున్నారు. భద్రతా దళాలు పూర్తి అప్రమత్తంగా ఉన్నాయని, ఎలాంటి ముప్పునైనా దీటుగా ఎదుర్కొంటాయని, సీనియర్ అధికారి విలేకరులతో తెలిపారు.